కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

వరంగల్ : fb.com/vaartha

PUBLISHED FROM WARANGAL, KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 287 పేజీలు : 8+16 వెల : 6.50

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

# అప్పటి తెలంగాణ

2014కి ముందు ఎట్లుండే తెలంగాణ

## కరువు, కరెంటు కోతలతో దెబ్బతిన్న పత్తి, వరి రైతులు

నవంబరు, 14, 2011, ఈటీవీ

పట్టి, వారి పంటలు రైతులని నిలువునా ముంచేశాయి. వర్షాభావానికి తోలేదు, విద్యుత్ కోతలు అన్నదాతలను కృంగతీసాయి. పంటలు ఎండిపోయెను పెట్టుబడి రాక అప్పుల్లో కూరుకుపోయేటున్నారు. కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచారంగా మారింది.



## రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ కోత, ఈ రోజు నుంచే అమలు



ఆగష్టు 21, 2012. వన్ ఇండియా తెలుగు

హైదరాబాద్: రాష్ట్రంలో విద్యుత్ కోత మరింత పెరిగింది. విద్యుత్ కో... సమయాలను ప్రభుత్వం మంగళవారం అధికారికంగా ప్రకటించిం... విద్యుత్ కోత సమయాలు మంగళవారం నుంచే అమలులోకి వస్తా...



## ఇప్పటి వరకు రాష్ట్రం లో ఉన్న అనధికారిక విద్యుత్ కోతలు ఎప్పటి నుంచి అధికారంగా అమలుకానున్నాయి

జులై 31, 2012. ఈటీవీ

ఇప్పటివరకు రాష్ట్రంలో ఉన్న అనధికార విద్యుత్ కోతలు ఇక మీదట అధికారంగానే అమలు కన్నునాయి. ఎంపీడీసీల్ పరిధిలోని 5 జిల్లాలకు భారీ విద్యుత్ కోత. తెలంగాణలోని 5 జిల్లాలకు భారీ విదుత్ కోత అమలులోకి రానున్నది. వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాదు, కరీంనగర్ లో కోతలకు ఆదేశాలు జారీచేశారు.




## హైదరాబాద్‌లో కరెంటు కోత

అక్టోబర్ 08, 2013. సాక్షి

రాష్ట్ర విభజనను నిరసిస్తూ సీమాంధ్ర విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె ప్రభావం హైదరాబాద్‌పై పడింది. ప్రధాన విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి నిలిచిపోవడంతో గ్రేటర్ కోటాకు కోత పడింది. డిమాండ్ కు సరఫరాకు మధ్య భారీ వ్యత్యాసం ఏర్పడటంతో విడతల వారీగా కోర్‌సిటీలో రెండు గంటలు, శివారు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు.



కేంద్రాలు, కార్పొరేషన్లలో విద్యుత్ ... ఉంటుంది. హైదరా...





## తెలంగాణలో మరింత పెరిగిన విద్యుత్ సంక్షోభం

డిసెంబర్ 09, 2011. ఈటీవీ

చలి కాలం లోను ఏడ పేడ కర్రెంట్ కోతలు తప్పట్లేదు విద్యుత్ వాడుకదారులు పగలు మాత్రమే కోట విధిస్తున్న పంపిణీ సంస్థలు ఇక రాత్రిళ్ళు అందుకు సిద్ధమైనాయి.



## ఖరీఫ్ కి కరెంటు కోతలు తప్పేలాలేవు




## మళ్లీ కరెంట్ కోతలు

జులై 31, 2013. సాక్షి

## కోతల కాలం: వర్షాలు మొహం చాటేయడంతో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిపోతుంది

జూన్ 26, 2011. టీవీ 5

జలవిద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడంతో ఢిమాండ్ కు తగ్గ సప్లై చెయ్యలేక ట్రాన్స్కో అధికారులు చేతులు ఎత్తేసారు. అటు ఖరీఫ్ సాగుకు కర్రెంట్ రాక మోటార్లు పనిచేయక రైతాంగం దిక్కుతోచని స్థితి లో ఉన్నారు. కేవలం పల్లెలోనే కాదు పట్టణాలకు కూడా

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

భారత రాష్ట్ర సమితి

ఓపెన్ పేజ్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




ఉత్కంఠ పోరులో ఆస్ట్రేలియా విజయం
ఆటలో


epaper.vaartha.com WWW.VAARTHA.COM వరంగల్ fb.com/vaartha

PUBLISHED FROM WARANGAL, KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 287 పేజీలు : 8+16 వెల : 6.50


# ఇక 13 రోజులే..

## అసెంబ్లీ బరిలో నిలిచిన 2,290 మంది అభ్యర్థులు

## మొత్తం ఓటర్లు 3.26 కోట్లు.. మహిళలు అధికం

## భారీ బందోబస్తు సహా ఎన్నికలకు అంతా సిద్ధం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్16:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మూడో ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ ఎన్నికలను సెమీఫైనల్‌గా భావిస్తున్న ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటూ ముందుకు సాగుతున్నాయి. ఎన్నికల సమరానికి మరో 13 రోజులే ఉంది. 28న ప్రచారం ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 30న జరిగే ఎన్నికలకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ ఎన్నికల్లో 4798 మంది నామినేషన్లు సమర్పించగా, పరిశీలన తర్వాత 2898 మంది నామినేషన్లకు ఆమోదం దక్కింది. నామినేషన్ల ఉపసంహారణ అనంతరం 2290 మంది అభ్యర్థులు తుది పోరు బరిలో నిలిచారు. అత్యధికంగా ఎల్బీనగర్‌లో 48 మంది, గజ్వేల్‌లో 44 మంది,కామారెడ్డిలో 39 మంది పోటీలో నిలిచారు. అత్యల్పంగా నారాయణపేటలో ఏడుగురు, బాన్సువాడలో ఏడుగురు చొప్పున బరిలో ఉన్నారు. పాలేరులో 37, కోదాడలో 34, నాంపల్లిలో 34, ఖమ్మంలో 32, నల్లగొండలో 31, కొత్తగూడెంలో 30 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఇలా ఎన్నికల పోటీలో ఉన్న తుది పోటీదారుల జాబితా ఈసీ ప్రకటించింది. నామినేషన్ల ఘట్టం పూర్తవడంతో ఎన్నికల ప్రచారం ఇక మరింత జోరు అందుకోనుంది. ఇక ≫2




గురువారం ఆదిలాబాద్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్. సభకు హాజరైన అశేష ప్రజానీకం

# కరెంటా! కాంగ్రెస్సా?

## ఏది కావాలో ప్రజలే తేల్చుకోవాలన్న సిఎం కెసిఆర్

## బిజెపి, కాంగ్రెస్‌కు ఓటేస్తే మురుగు కాల్వలో వేసినట్లే

## ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ ప్రజలను కాపాడుకుంటా

## ఆదిలాబాద్, ఇచ్చోడ ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి

**ఆదిలాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ ప్రజలను కాపాడుకుంటానని, బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటేస్తే మురికి కాల్వలో వేసినట్టేనని సీఎం కేసీఆర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గులాబీ దళపతి కేసీఆర్ ఎటు చూసిన గులాబీ రంగులో మెరిసిపోయింది. వేలాదిమంది కార్యకర్తలతో ఈకార్యక్రమం అంత దద్దరిల్లింది. జిల్లా బీఆర్ఎస్ నాయకులు సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా జోగురామన్న మాట్లాడుతూ తెలంగాణ రాకముందు ఆదిలాబాద్ జిల్లాకు రావాలంటేనే భయపడేవారు అభివృద్ధి కార్యక్రమాలు నోచుకోలేని జిల్లాగా పేరుగాంచింది కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించుకున్నాక ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆదిలాబాద్ ఇంత అభివృద్ధి చెందిందంటే దానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అని జిల్లా వాసులు ఎప్పుడు ఆయన రుణపడి ఉండాలని కోరారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ చైతన్యం ఎక్కువ ఉండే నియోజక వర్గ ఆదిలాబాద్, నియోజకవర్గం బాగుపడాలని ప్రతి ఒక్కరూ కోరుకోవాలి, మంది మాటలు విని ఆగం అయిపోవద్దు, ఐదు సంవత్సరాలు కష్టాల పాలుఅవ్వద్దు, స్వతంత్రంవచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా ఇంకా పరిణతి లేదు. ఓటు వేసే ముందు అన్ని ఆలోచించి వేయాలి, మనం 24గంటల కరెంటు ఇస్తే కాంగ్రెస్ మూడు గంటలు చాలంటుంది. ఆదిలాబాద్‌లోని ఎమ్మెల్యే గెలిస్తే హైదరాబాద్‌లో ఆ పార్టీ నాయకుడే సీఎంగా కూర్చుంటారు. వందల రూపాయలు ఉన్న పింఛన్‌ను వేల రూపాయలు పెంచాం. స్వయంగా రాహుల్ గాంధీ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తామని, ధరణి ఉన్నంత వరకే పేదలకు న్యాయం జరుగుతుందని, ధరణి తీసేస్తే పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాలు ≫2

### ధరణితో రైతులకే అధికారం

**నర్సాపూర్ సభలో సిఎం కెసిఆర్**

7లో

## పోల్ పోరు

### 5 సెగ్మెంట్లలో నేడు రాహుల్ ప్రచారం

#### రానున్న ఖర్గే



**హైదరాబాద్ నవంబర్ 16,ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల్లో జోష్ పెంచేందుకు మరోమారు కాంగ్రెస్ అగ్రనేతలు సుడిగాలి పర్యటన చేసేందుకు రాష్ట్రానికి వస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో పాటు ఏఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే శుక్రవారం తెలంగాణకు రానున్నారు. ఉదయం 10 గంటలకు బెంగుళూరు నుంచి మల్లికార్జునఖర్గే రానున్నారు. అదే విధంగా రాహుల్‌గాంధీ ఢిల్లీనుంచి ఉదయమే బయలు దేరుతారు. శుక్రవారం ఆయన ఐదు నియోజకవర్గాలలో ప్రచారం చేస్తారు. పినపాక, పరకాల,వరంగల్ తూర్పు, వరంగల్‌పశ్చిమ, రాజేంద్ర ≫2

### అమిత్‌షా సభకు 'సకల జనుల విజయ సంకల్ప సభ'గా పేరు

**హైదరాబాద్, నవంబరు 16 ప్రభాతవార్త:** బిజెపి ఎన్నికల ప్రచారాల్లో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈనెల 18న తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ప్రచార కార్యక్రమాలలో భాగంగా వివిధ బహిరంగ సభలలో పాల్గొనున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు.గద్వాల నియోజకవర్గంలో 10 గంటలకు, నల్గొండ పట్టణంలో 12 గంటలకు, వరంగల్ తూర్పునియోజకవర్గంలో మధ్యాహ్నం 2గంటలకు ఈ బహిరంగ సభలలో అమిత్‌షా పాల్గొననున్నారు. కాగా ఈ బహిరంగ సభలకు సకల జనుల విజయ సంకల్ప సభగా నామకరణం చేసినట్లు ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు. అదే రోజున అమిత్ షా చేతుల మీదుగా బిజెపి మేనిఫెస్టో ఆవిష్కరణ జరగనుంది.

### రేపు 'ఇంద్ర ధనస్సు' బిజెపి మేనిఫెస్టో

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్16:** కమల వికాసమే లక్ష్యంగా కాషాయదళం ఎన్నికల ప్రణాళికను సిద్ధం చేసింది. అన్నివర్గాల ప్రజలను ఆకర్షించేలా మేనిఫెస్టోను రూపొందించినట్లు సమాచారం. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోకు ఇంద్రధనస్సు' అని నామకరణం చేసినట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ మేనిఫెస్టో,కాంగ్రెసన ఆరు గ్యారెంటీలకు ధీటుగా ఏడు ప్రధాన అంశాలపై హామీ ఇవ్వబోతున్నట్లు బిజెపి వర్గాలు తెలిపాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీనే గ్యారెంటీ'తో బిజెపి ఎన్నికల ప్రణాళికను ప్రకటించనుంది. ఈనెల 18న ఉదయం కేంద్ర హోం మంత్రి అమిత్‌షా హైదరాబాద్‌లో మేనిఫెస్టోను ప్రకటించనున్నారు. మేనిఫెస్టోలో ప్రధానంగా ఉచిత విద్య, వైద్యంతో పాటు నిరుద్యోగులు, సామాన్యులు,రైతులకు లబ్ది చేకూర్చే అంశాలతో రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది.

### ప్రజల్లోకి బిఎస్పి

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీతోపాటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఎస్పీ కూడా ప్రచారం నిర్వహిస్తున్నాయి. అయితే బీజేపీ, కాంగ్రెస్‌లకు జాతీయ నాయకులు హాజరవుతుండగా.. బీఆర్ఎస్‌కు పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక రాష్ట్రంలోని 111 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న బీఎస్పీ కూడా తన ప్రచారం నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు తాను పోటీ చేస్తున్న సిర్పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ≫2

# హామీలు మరిచిన కెసిఆర్


## కెజి టు పిజి ఉచిత నిర్బంధ విద్య, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాలు.. ఇంకా ఎన్నో హామీలు ఏమయ్యాయి?

## ఆయన మళ్లీ ఓటు అడగడం విడ్డూరం

### ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం: మేడ్చల్‌లో రేవంత్



**మేడ్చల్, నవంబర్ 16, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అందిస్తే కుటుంబీకులతో రాక్షస పాలన సాగిస్తున్న కేసీఆర్ గద్దె దిగాల్సిన సమయం ఆసన్నమైందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నిర్వయించిన కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రజల ఆకాంక్షమేరకు సోనియమ్మ ప్రత్యేక తెలంగాణను ఇస్తే దాన్ని తన స్వార్థ ప్రయోజనాలకు మార్చుకుని ప్రజా సొమ్మును ఇష్టం వచ్చిన రీతిగా, తన కుటుంబీకులకు దారాదత్తం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. తెలంగాణ వస్తే కేజీ టు పీజీ ఉచిత నిర్భంద విద్య, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి, అర్హులైన వారికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు, మైనార్టీలకు ప్రత్యేక రిజర్వేషన్‌తో పాటు మరెన్నో వాగ్ధానాలు చేసిన కేసీఆర్ అన్నింటిని మర్చిపోయి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేసి మూడోసారి కూడ తనను ముఖ్యమంత్రి చేయాలని కోరుతూ ప్రజల ముందుకు రావడం ఆయన తెలివి తక్కువ తనానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇవ్వకపోతే కేసీఆర్ నాంపల్లి దర్గావద్ద బిచ్చం అడుక్కునే వాడని ఎద్దేవా చేశాడు. రబ్బురు చెప్పులు వేసుకుని తిరిగే అల్లుడు హరీష్‌రావు వేల కోట్లు ఎలా సంపాదించా డని, అమెరికాలో బాత్రూంలు కడిగే కేటీఆర్ జన్వాడలో వందఎకరాలు ఎలా కొన్నాడని, కోట్లడబ్బు ఎలా వెనుకేసుకున్నాడని ప్రశ్నించాడు. మేడ్చల్ నుండి ఎన్నికైన మంత్రి మల్లారెడ్డి ఈ ప్రాంతానికి ఏమిచేశాడో చూపాలని,కనీసం ఇక్కడి విద్యార్థులకు డీగ్రీ కళాశాలను కూడ తీసుకురాలేకపోయని ఆయన తన స్వంత 30 ఇంజనీరింగ్ కళాశాలలు, మూడు మెడికల్ కళాశాలలతో పాటు యూనివర్శిటిని మాత్రం పకడ్బందీ చేసుకున్నాడని ఆరోపించాడు. ఈప్రాంతం నాడు దేవేందర్‌గౌడ్, మొన్నటి సుధీర్‌రెడ్డి హయంలోనె అభివృద్ధి చెందింది తప్పా ఎంపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన మల్లారెడ్డి మాత్రం ఎక్కడి సమస్యలు అక్కడనే పెట్టి తన ఆస్తులు కాపాడుకుంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైయ్యారని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయంలో ఏమి చేశారని ప్రశ్నించే వారికి కండ్లు లేవా అని, కాంగ్రెస్ హయంలోనె ఔటర్ రింగురోడ్డు ఏర్పాటు అయ్యిందని, ఐటీ కంపనీలు వచ్చాయని. రాజీవ్‌గాంధీ ≫2



# 'ధరణి'కి బదులు 'భూ భారతి'!

## కాళేశ్వరం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ

## కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదలకు సర్వం సిద్ధం

## నేడు ఆవిష్కరించనున్న మల్లికార్జున ఖర్గే

**హైదరాబాద్, నవంబర్ 16,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో అధికార భారత రాష్ట్ర సమితి తోపాటు కాంగ్రెస్,బిజెపి,ఎంఐఎం, బిఎస్‌పి పార్టీలు ప్రచారంలో వేగం పెంచాయి.మేనిఫెస్టో ప్రకటనలతో ప్రచారయుద్ధంకు మరింత ఊపు వస్తుంది. కాంగ్రెస్ మేనిఫెస్టో మేనిఫెస్టో విడుదలకు శుక్రవారం ముహుర్తం ఖరారు చేసుకొంది. గాంధీభవన్ వేదికపై ఏఐసిసి మల్లికార్జున ఖర్గేతో మేనిఫెస్టోను టిపిసిసి ఆవిష్కరణ చేయబోతున్నది. అధికార పార్టీ బిఆర్‌ఎస్ ఇప్పటికే మేనిఫెస్టోను ప్రకటించి ప్రజల్లో ఆయా అంశాలపై విస్తృతంగా చర్చ జరిగే వాతావర్ణం ఏర్పాటు చేసుకొంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోకు ముందుగా అధికారంలోకి వస్తే ఏం చేస్తామో ఆయా రంగాలను సామాజిక కోణాల ప్రాధాన్యతను బట్టి డిక్లరేషన్ విడుదల చేసింది. అయితే మేనిఫెస్టో అనేది ఎన్నికలలో పాల్గొనే రాజకీయ పార్టీకి ఒక పవిత్ర పుస్తకం దానిని రూపొందించి విడుదల చేస్తేనే ప్రజల్లో నమ్మిక కలుగుతుంది. అందుకే కాంగ్రెస్ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చైర్మన్‌గా మెనిఫెస్టో కమిటి వేసింది. ఆ కమిటి అనేక రంగాల లబ్ధప్రతిష్ఠులతో పలుమార్లు సమావేశాలు జరిపారు. అణగారిన వర్గాల, పారిశ్రామిక వర్గాలు అందరి అభిప్రాయాలు పరిణగణలోకి తీసుకొని శ్రీధర్‌బాబు నేతృత్వంలో రూపొందించిన మేనిఫెస్టో శుక్రవారం వెలుగు చూడబోతుంది. శుక్రవారం ఉదయం 11గంటలకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గాంధీభవన్‌లో విడుదల చేయబోతున్నారు. ఈ మేనిఫెస్టోలో రైతు డిక్లరేషన్,మహిళాడిక్లరేషన్, మైనార్టీ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, ఆరు గ్యారెంటీలతో పాటుగా సిటిజన్ చార్ట్‌కి చట్టబద్దత, ధరణి పోర్టల్ స్థానంలో భూ భారతి పోర్టల్, పసుపుకుంకుమ పథకంతో పాటు లక్ష రూపాయలనగదు తో పాటు తులం బంగారం బహుహతి ఇవ్వడం. తెల్లరేషన్‌కార్డులు కలిగినవారికి సన్నటి బియ్యం ఇవ్వడం అభయహస్తం కింద 9 నిత్యావసరాలు పౌరసరఫరా లతో పంపిణీ చేయడం, ఆర్‌ఎంపిలకు అక్రిడిటేషన్‌లు ఇవ్వడం, రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వడం, ≫2

# చరిత్ర తెలియని కెసిఆర్



5లో

## తెలంగాణలో అత్యధిక ద్రవ్యోల్బణం

## ఇబ్బందులను అధిగమించి తెలంగాణ ఇచ్చాం

### కేంద్రమాజీ మంత్రి చిదంబరం

# నేటి రాత్రి అమిత్‌షా రాక



## రేపు గద్వాల, నల్లగొండ, వరంగల్‌లో పర్యటన

## 23 తర్వాత అగ్రనేతల విస్తృత ప్రచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్16:** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శుక్రవారం తెలంగాణకు రానున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వస్తున్న అమిత్ షా శుక్రవారం రాత్రి 11 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా బేగంపేటలోని ఐటీసి కాకతీయ హోటల్‌కు చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు. శనివారం ఉదయం అల్పాహారం అనంతరం 10-30 గంటలకు సోమాజిగూడలోని కత్రియా హోటల్‌కు చేరుకుని బిజెపి ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో గద్వాల్‌కు బయలుదేరి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహించే సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొంటారు ఆ తర్వాత అక్కడి నుంచి నల్లగొండ, ఆ తర్వాత వరంగల్ సభలలో పాల్గొంటారు. వరంగల్ పర్యటన ముగించుకుని సాయంత్రం బేగంపేట ఐటీసి కాకతీయ హోటల్‌కు చేరుకుంటారు. అక్కడ కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. రాత్రి 7 గంటలకు సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్ నేతలతో అమిత్‌షా సమావేశం కానున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తామని ఇటీవల హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మార్పీఎస్ ముఖ్య నేతలతో అమిత్‌షా సమావేశం కానున్నారు. ఎన్నికల్లో బిజెపికి మద్దతు తెలపడంతో పాటు ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. క్లాసిక్ గార్డెన్‌లో సమావేశం ముగించుకుని అక్కడి నుంచి నేరుగా బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి 8.15 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో తిరుగు ≫2

# ఐదు రాష్ట్రాలలో 1000 కోట్లు స్వాధీనం

## ఒక్క తెలంగాణలోనే రూ.585 కోట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్16:** ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాలలో రూ.1000 కోట్లకు పైగా స్వాధీనాలు జరగ్గా, ఒక్క తెలంగాణలోనే ఇందులో సగానికి పైగా రికార్డయ్యాయి. అక్టోబర్ 9న ఉదయం 9 గంటల నుంచి నవంబర్ 16న ఉదయం 9 గంటల వరకు రూ.585 కోట్ల 27లక్షల 55వేల 488 స్వాధీనాలు ≫2

# ప్రతి పల్లె బిఆర్‌ఎస్‌నే కోరుతోంది..

## హత్యలు చేసే నేతలను ప్రజలు తిరస్కరిస్తున్నారు

## మెయినాబాద్ రోడ్‌షోలో మంత్రి కెటిఆర్



గురువారం మొయినాబాద్ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్

**చేవెళ్ళ,నవంబర్ 16, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రతి పల్లే ముడవ సారి తెలంగాణ ప్రభుత్వం రావాలని, సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ సిఎంగా కెసిఆర్ ప్రమాణస్వీకారం చేయాలని ప్రతి ఒక్కరు కోరుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గురువారం చేవెళ్ళ నియోజకవర్గంలోని మొయినాబాద్ మండల కేంద్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి,చేవెళ్ల ఎన్నికల ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి రోడ్ షో నిర్వహించారు. మొయినాబాద్‌లో నిర్వహించిన రోడ్ షోకి వేయిలాది మంది జనం తండోప తండాలుగా తరలి వచ్చి కారు గుర్తుకు ఓటు వెసి అత్యధిక మెజర్టీతో కాలే యాదయ్యను మూడవ సారి ఏమ్మెల్యేగా గెలిపిస్తామని నినాదాలు చేశారు. భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, జనం గజమాలతో కెటిఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ చేవెళ్ల నియోజవర్గం ప్రశాంతంగా ఉండాలంటే కాలే యాదయ్యకు ఓటు వెసి గెలిపించాలన్నారు.చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీంభరత్‌ది నెర చరిత్ర గలదని, గతంలో అయుధాలు సరఫరా చేసే ముఠాకు నాయకుడుగా వ్యవరించారని, సాదు జంతువుగా ఉండి సేవచేసే యాదయ్యను గెలిపించాన్నారు. నిత్యం హత్యలు చేయాలని ≫2

వార్త


పశుత్వం నుండి రావటం, మానవత్వంతో జీవించడం, దివ్యత్వంతో అంతమొందటమే మానవ లక్షణం.

-సత్యసాయి బాబా

# భద్రత కంటే రాబడే ముఖ్యమా?


మానవుడి సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం.రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. మరి ఆ సోపానాలే మృత్యువు మార్గాలు అయితే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి?దేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లున్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడో, లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడో అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించడం, ఆ తర్వాత మరిచిపోవడమో, లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది.పాలకపెద్దలు ప్రమాదాల నివారణ విషయంలో ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా, చట్టాల్లో మార్పులు తెచ్చినా ప్రమాదాలు తగ్గడం లేదుకదా అంతకంతకు పెరుగుతున్నాయి. తాజాగా జమ్మూకాశ్మీర్‌లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏకంగా ముప్పైఎనిమిది మంది మరణించారు. మరోఇరవై మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రు లైనవారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.యాభైఎనిమిది ప్రయాణీకులతో బయల్దేరిన ఈబస్సు బటోడ్-కిష్త్వాడ్ జాతీయ రహదారిపై దోడా జిల్లాలో ఉదయం పన్నెండుగంటల సమయంలో ప్రమాదానికి గురైంది. బస్సు సామర్థ్యం కన్న ఎక్కువ ప్రయాణీకులను నింపి వెళుతున్న ఈ బస్సు రోడ్డు బాగాలేని కారణంగా యూటర్న్ తీసుకుంటున్న సమయంలో అదుపుతప్పి మూడువందల అడుగుల లోతులోని లోయలోపడిపోయింది. దేశంలో రక్తసిక్తంకాని రోజులు లేవని చెప్పొచ్చు. రహదారి భద్రతలో వేగం కన్నా ప్రాణం మిన్న అనే ప్రధాన సూత్రాన్నిపెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. అటు కేంద్రం,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాదాల నివారణకు అనేకచర్యలు చేపడుతున్నాయి. కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నారు. మరొకపక్క గంటకు 200కిలోమీటర్లపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలను తయారు చేస్తున్నారు.వాటి భద్రతకు సంబంధించి ఎన్నో జాగ్రత్తలు రూపొందిస్తున్నారు.మరొకపక్క ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. నిబంధనలను అతిక్రమించినవారికి భారీగా జరిమానాలు విధిస్తున్నారు.దేశవ్యాప్తంగా చూసినా జరిమానాల రూపంలోనే కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి జమ అవుతున్నాయి. అయినా ప్రమాదాల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నా భారతదేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. ప్రపంచ వ్యాప్తంగా యేటా రహదారి ప్రమాదాల్లో దాదాపు పద్నాలుగు లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నట్లుఅంచనా. ఇందులో భారతదేశంలో లక్షాయాభైవేల వరకు అసువులు బాస్తున్నారు.ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లో ఉన్నది కేవలం రెండు శాతం మాత్రమే. అయినా మొత్తం రహదారి ప్రమాదాల మరణాల్లో పదకొండు శాతం భారత్‌లోనే జరగడం ఆందోళనే కాదు ఆవేదన కలిగిస్తున్నది.ఇక ప్రమాదాల్లో క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంచనాలకే అందడం లేదు. ఆస్తినష్టం కూడా భారీగా జరుగుతున్నది. ఆస్ట్రేలియా, బ్రిటన్, తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలు తీసుకురావడం వల్ల కొంతమేరకు ఈ ప్రమాదాలను నియంత్రించగలుగుతున్నాయి. భారత్‌లో ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. 2014 జూన్‌లో అప్పటి కేంద్రమంత్రి జోగినాథ్‌ముండే రహదారి ప్రమాదంలో మరణించినప్పటి నుంచి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నాలను తీవ్రతరంచేశారు. 2020 నాటికి రహదారి ప్రమాదాల మరణాలను సగానికి తగ్గించాలంటూ బ్రెసిలియా ఒప్పందంపై భారత్‌సంతకం చేసిన తర్వాతనూతన బిల్లుకు రూపకల్పన జరిగింది. మోటారు వాహనాల సవరణ బిల్లు 2019కి పార్లమెంటు ఆమోద ముద్ర వేసింది. ఈ చట్టంతోనైనా కొంతలోకొంత మార్పువస్తున్నదని ఆశించారు. తగ్గడం అటుంచి పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రమాదాలు వెలుగుచూడకుండా పోలీసురికార్డులకు ఎక్కకుండా కనుమరుగైపోతున్నాయి. ప్రమాదాలు జరిగిన వెంటనే కొందరు దళారులు రంగప్రవేశం చేసి రాజీపథకాన్ని ప్రవేశపెడుతున్నారు. మరణించిన వారు ఎలాగో తిరిగిరారు, డ్రైవర్‌ని కానీ, వాహన యజమానిని కాని ఇబ్బంది పెడితే వచ్చేది ఏమీ లేదని డబ్బును ఎరగాచూపి కేసులు వెలుగు చూడకుండా చేయగలుగుతున్నారు. ప్రమాదాలకుకారణాలు ఎన్నో ఉన్నా మద్యమే కీలకపాత్ర పోషిస్తున్నదనేది అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. అయినా ఆదాయం ఆశలో మద్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. ఆదాయం పెరుగుతుండవచ్చు.కానీ జరుగుతున్న అనర్థాలు పట్టించుకోకపోవడం విచారకరం. తెలుగు రాష్ట్రాల్లో కూడా యేటా పదిహేనువేల మందికిపైగా మరణిస్తుండగా, మరో యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. ఇలాగే కొనసాగితే ఈ సంఖ్య రెట్టింపయ్యే సమయం ఎంతోదూరంలో లేదని చెప్పొచ్చు. భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు,పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాలు పడుతున్న మానసికవేదన వర్ణనాతీతం. కుటుంబసభ్యులను కోల్పోయినఅభాగ్యులకు ఏమిచ్చినా మాటలతో ఎంత ఊరట కల్పించినా వారి శోకాన్ని తీర్చలేవు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడం మాని మానవతా దృష్టితో ప్రమాదాల నివారణకు నడుంకట్టాలి.

మన అదృష్ట, దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మాన మాటలు.



సర్.డబ్ల్యు. ర్యాలీ

క్షమత, సమత, మమతలతో కూడిన మానవతావాదమే నేటి యుగ ధర్మం.



వాజపేయి

## ప్రజావాక్కు



### కోర్టు ఆదేశాలు బేఖాతరు

దీపావళి పండుగ వేళ నిషేధిత రసాయనాల టపాకాయల నిల్వ, విక్రయం, కాల్చడంపై సుప్రీంకోర్టు విధించిన నిషేధాన్ని బేఖాతరు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదు. ఇటీవల కాలంలో దేశంలోని ప్రధాన నగరాలతోపాటు పట్టణాలలో కూడా వాయుకాలుష్య తీవ్రత పెరిగింది. దీంతో సుప్రీంకోర్టు నిషేధిత రసాయనాలు కలిగినటపాసులను కాల్చవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలు గాలికి వదలడం విచారకరం. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు కూడా చిత్తశుద్ధి కనపరచలేదు. పంట వ్యర్థాలు కాల్చడం, పండుగలు వేళ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు వాడడం, నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగించడం, ఎన్నికలు, ర్యాలీలు మొదలైన వివిధ సందర్భాల్లో విపరీతంగా టపాసులు కాల్చడం, అడవుల నరికివేత తదితరవిషయాలలో ప్రజలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఇది ఎంత మాత్రం సమంజసంకాదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విచక్షణతో ఓటు వేయాలి

తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో గెలవడానికి అన్నిరాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు.వీరందరూ చేస్తోన్న ప్రచారానికి ప్రజల మద్దతు మాకే ఎక్కువగా ఉందని ఒకరితో మరొకరు పోటీపడుతూ అన్ని పార్టీల అభ్యర్థులు ప్రజలకి డబ్బులిచ్చిప్రచారానికి తీసుకెళ్తున్నారు.పాలకులను ప్రశ్నించే ఓటు అనే ఆయుధాన్ని అమ్ముకోకూడదు.వీరిచ్చే తాయిలాలకు ఆశపడితే మన భవిష్యత్తునూ మనమే అంధకారంలోకి నెట్టేసుకున్నట్లు అవుతుంది. అయిదేళ్ల పాలనలో నిబద్ధత, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ అవినీతి రహిత పాలనను అందించే వారికే పట్టం కడితే అభివృద్ధి సాధ్యం అవుతుంది. కాబట్టి ఓటర్లందరూ విచక్షణగా ఓటు వేస్తేనే సమాజానికి మేలు జరుగుతుంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఓటర్ల జాబితాలో లొసుగులు

ఓటు హక్కు అనేది ప్రతిపౌరుని హక్కు. ఇల్లు,వాకిలీ, తిండి తిప్పలు లేనివాళ్లకి కూడా ఓటుహక్కుఉంది.కొందరు రాజకీయ ప్రబుద్ధులు ఓట్లను తొలగిస్తున్నారు. తమకు ఓటు వేసే అవకాశం లేనివాళ్ల ఓట్లు తొలగిస్తున్నారు.కొందరు మరణించిన వారి ఓట్లను వేరే వాళ్లతో వేయించుకుంటున్నారు. కొన్నికోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎన్నికలు నిర్వహించడం దేనికి? ఎన్నికలు సాఫీగా జరిగేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి.

-వి.వివేక్, విశాఖ జిల్లా

### అశ్రద్ధ వహించకూడదు

ఈ మధ్యకాలంలో ఉమ్మడి ఆస్తులరిజిస్ట్రేషన్ విషయంలో జరుగుతున్న అన్యాయాఘటనలు ఉమ్మడికుటుంబాలలో ఒక ఆందోళనను, అలజడులను రేకెత్తిస్తున్నాయి అనే మాట సత్యదూరం కాదు. ఎందుకంటే ఎక్కువ మంది కుటుంబ సభ్యులు ఉన్న ఉమ్మడి కుటుంబాలలో పొరపాటున నిరక్షరాస్యులు అయిన వృద్ధ తల్లిదండ్రులు ఉన్నారు అంటే ఆ ఇంటి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఎంతోఅప్రమత్తంగా ఉండాల్సిన అవశ్యకత ఎంతైనాఉంది. లేకపోతే వృద్ధులైన తల్లిదండ్రులు నిరక్షరాస్యులు అయితే అదే ఒక గొప్ప బలహీనతగా భావించి నిరక్షరాస్యులు అయిన వృద్ధ తల్లిదండ్రులను ఎదోలా మభ్యపెట్టి, వారిని మాయ చేసి వారిని పక్కదోవ పట్టించి మేము లోను తీసుకోవాలనే సాకుతోనో లేక మీకు పింఛను,రేషన్‌కార్డు ఇస్తామనో వారి నుంచి ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాలపై సంతకాలు తీసుకొని మరీ ఆస్తులనుతమవశం చేసుకొని మిగతావారికిద్రోహం చేస్తున్నారు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### శాంతియుత చర్చలు అవసరం

ఇటీవల కాలంలో ప్రపంచంలో ప్రపంచశాంతి కరవైపోతుందా? మూడవప్రపంచయుద్ధం వస్తుందా?అనిపిస్తుంది.దీనికి కారణం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం. ఇలా కొనసాగుతుంది. ఈ మధ్య ఇజ్రాయెల్,పాలస్తీనా దేశాల మధ్య యుద్ధం ఇవన్ని చూస్తుంటే ప్రపంచ శాంతికి విఘాతం కలిగేసూచనలు కనిపిస్తున్నాయి. అగ్రరాజ్యాలు సంయమనం పాటించి ప్రపంచ శాంతికి కృషి చేయాలి.పగలు, ప్రతీకారాలు పక్కన పెట్టి దేశాల మధ్య అంతరాలు తొలగి విశ్వమానవ సౌభ్రాతృత్వంతో ప్రజలు మెలగాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలి

పెద్ద పెద్ద నగరాలలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య జటిలం అవుతుంది. నగరాలలో ట్రాఫిక్ సమస్యను ఎదుర్కోనడానికి మార్గాలు చూడవలసిన అవసరం సంబంధిత అధికారులపై ఉంది. పెద్ద పెద్ద వాహనాలు నగరంలో రాకుండా, నగరం బయటి నుంచే వేళ్లేలా చూడాలి. అవసరమైన ప్రాంతాలలో ఫ్లైఓవర్‌లను నిర్మించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి, వాటికి నిధులు విడుదలై, అవి నిర్మితం అయ్యే విధంగా చూడాలి. ఉదయం, సాయంత్రం వేళలో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. పట్టణాలలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని వారికి తగ్గట్టు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ఈ ఎన్నికల్లోనైనా ప్రజలు గెలుస్తారా?

*తెలంగాణరాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో విజేత ఎవరు ప్రజల మనసు గెలిచి అధికారంలోకి వచ్చేది ఎవరు అనేది డిసెంబర్ 3న వెలువడే ఫలితాలే తేల్చబోతున్నాయి. మార్పు కావాలనుకుంటే కాంగ్రెస్‌కి పాలన కొనసాగాలనుకుంటే బిఆర్‌ఎస్‌కి అవకాశం దక్కుతుది.కెసిఆర్ పదేపదే చెబుతున్నట్లుగా ఎన్నికలలో ప్రజలుగెలవాలి. కానీ స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలలో పార్టీలు గెలుస్తూ ప్రజలు ఓడిపోతూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జాతీయ రాజకీయాలను 2024లోక్‌సభ ఎన్నికలను కూడా ప్రభావితం చేసేవి కాబట్టి తెలంగాణతోపాటు మరొక నాలుగు రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలే దేశవ్యాప్తంగా పతాకస్థాయిలో వినపడుతున్నాయి.*



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన మొదటి ఎన్నికలో తెలంగాణరాష్ట్ర ఏర్పాటుఅంశం రెండోసారి జరిగిన ఎన్నికలలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణను మళ్లీ ఆంధ్రపాలకుల చేతిలో పెడదామా అనేది ఎన్నికల అస్త్రాలు అయితే, మూడోసారి జరుగుతున్న ఎన్నికలలో కర్ణాటక కరెంటు చుట్టూ ఎన్నికల ప్రచారం జరుగుతున్నట్లుగా కనిపిస్తుంది. పాలక ప్రతిపక్ష పార్టీల ప్రచార సభలలో కరెంటు కర్ణాటకలో కాంగ్రెస్ పాలనా వైఫల్యాన్ని ఎన్నికలలో ప్రచారం చేయడం ద్వారా కాంగ్రెస్‌ని బలహీనం చేయాలని బిఆర్‌ఎస్ ఎన్నికల వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపిల మధ్య త్రిముఖ పోటీ కనిపిస్తున్నా ప్రధాన పోటీ మాత్రం అధికార బిఆర్‌ఎస్ ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్యనే ఉన్న నేపథ్యంలో గెలుపు కోసం రెండు పార్టీలు తమ రాజకీయ ఎత్తుగడలకి, వ్యూహాలకి పదును పెడుతున్నాయి. ఆరునెలల క్రితం కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఆ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీలు కీలక భూమిక పోషించాయి. గృహజ్యోతి, గృహలక్ష్మి, అన్న భాగ్య యువ నిధి శక్తి లాంటి ఐదు గ్యారంటీలతో కర్ణాటకలో గెలుపుని సొంతం చేసుకున్న కాంగ్రెస్‌పార్టీ అదే తరహాలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కూడా గెలుపు సాధించడానికి రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి చేయూత, గృహజ్యోతి, యువ వికాసం లాంటి ఆరు గ్యారంటీలను ప్రకటించింది. గృహజ్యోతి మహాలక్ష్మి లాంటి గ్యారంటీలు రాష్ట్రంలోని ఒక కోటి 63 లక్షల మహిళా ఓట్లను ఆకర్షించడం ద్వారా గెలుపుకు చేరువ కావాలని కాంగ్రెస్ పార్టీ ఆశిస్తుంది. అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఆరు గ్యారంటీలను డిక్లరేషన్‌లను మేనిఫెస్టోని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా గెలవాలనేది కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడగా కనిపిస్తుంది. నిజానికి ఈ ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీకి ఎన్నికలను ఎదుర్కోవడానికి, ఎన్నికలలో గెలవడానికి సరైన నినాదం అస్త్రం దొరకని నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం అపరిపక్వత అనాలోచిత కామెంట్లు ప్రకటనలే బిఆర్‌ఎస్ తన ఎన్నికల అస్త్రంగా మార్చుకొని ఎన్నికల ప్రచారం చేస్తూ కాంగ్రెస్‌ని ఓడించాలని వ్యూహాత్మకంగా ముందుకెళుతుంది. కెసిఆర్ ఇప్పటివరకు పాల్గొన్న 50కిపైగా బహిరంగ సభలలో కానీ కెటిఆర్, హరీశ్‌రావుల ప్రచారంలో కానీ రాహుల్ గాంధీ ధరణి బంగాళాఖాతంలో వేస్తామన్నారు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు వద్దన్నారు, రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అన్నారు అనే మూడు ప్రధాన అంశాలను తెరపైకి తెస్తూ కాంగ్రెస్‌పార్టీని ఇరకాటంలో పెడుతున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కేవలం ఐదుగంటల కరెంటు మాత్రమే ఇస్తుంది. కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ హామీలు అమలు కావడం లేదు. కాంగ్రెస్ ఇక్కడ గెలిస్తే మన వేలితో మన కంటినే పొడుచుకున్నట్లు అవుతుందనే ప్రచారాన్ని బిఆర్‌ఎస్ చేస్తుంది. కరెంట్ కావాలా, కాంగ్రెస్ కావాలా, రైతుబంధు కావాలా, రాబందులు



కావాలా, స్కీములు కావాలా, స్కాములు కావాలా అని బిఆర్‌ఎస్ పార్టీ ప్రచారం పదే పదే ప్రస్తావిస్తూ కర్ణాటకలో రైతులకు కరెంటు ఇవ్వడం లేదనే విషయాన్ని బలంగా చెబుతుంటే కర్ణాటకలో పేదలకు వారి గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కాంగ్రెస్‌పార్టీ ఇస్తుంది. మరి తెలంగాణలో మీరెందుకు ఇవ్వడం లేదని కాంగ్రెస్ బిఆర్‌ఎస్‌ని ప్రశ్నించలేకపోతుంది. బిఆర్‌ఎస్ తన ప్రచారం మొత్తాన్ని కర్ణాటక కరెంటు రైతుబంధు చుట్టూ తిప్పుతూ తన దశాబ్ది పాలనావైఫల్యాలు వెలుగులోకి రాకుండా జాగ్రత్తపడుతున్నట్లుగానే కనపడుతుంది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం తన ఐదు గ్యారంటీల హామీలను నిలబెట్టుకోలేకపోతుంది. కర్ణాటక ఒక ఫెయిల్యూర్ మోడల్ అని విమర్శిస్తున్న బిఆర్‌ఎస్ తన వైఫల్యాలు తాను ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని విషయాల మాటేమిటి అనే ప్రశ్నలు ప్రజల నుండి వినపడుతున్నాయి. దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో వైఫల్యం, పరీక్షల నిర్వహణలో వైఫల్యం, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో వైఫల్యం, మేడిగడ్డ ప్రాజెక్టు నాణ్యతాలోపాలపైన ప్రజలలో పెద్దఎత్తున చర్చ జరుగుతున్న మాట వాస్తవం. ప్రభుత్వ పథకాల అమలులో అవినీతి సొంత పార్టీ కార్యకర్తలకే లబ్ధి జరిగింది. ముఖ్యంగా దళితబంధు డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు పథకంలో జరిగిన అవినీతిపై ప్రజల నుండి వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుంది. మొదటి రెండు ఎన్నికలలో సునాయాసంగా విజయం సాధించిన బిఆర్‌ఎస్‌కి మొదటిసారి ప్రతిపక్షాల నుండి బలమైన పోటీ ఎదురవుతుంది. బిఆర్‌ఎస్ పార్టీ ఒక దశాబ్దం పాలన తరువాత సహజంగా ప్రభుత్వ ప్రజావ్యతిరేకత ఏర్పడుతుంది.కానీ ప్రభుత్వ ప్రజావ్యతిరేకత ఈ స్థాయిలో ఉంటుందని బిఆర్‌ఎస్ పార్టీ దానినాయకత్వం ఊహించలేకపోయింది.కాబట్టి గెలుపుపై ఎక్కడో పార్టీలో సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని వర్గాలలో ప్రభుత్వ ప్రజావ్యతిరేకత స్పష్టంగా కనపడుతుంది. కాంగ్రెస్ గెలవాలి గెలుస్తుంది అనేమాటప్రజల నుండి విస్తృతంగా వినపడుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో అలసత్వం పోటీ పరీక్షల నిర్వహణలో వైఫల్యం, పేపర్ లీకేజీలు యువతలో ప్రభుత్వంపైన వ్యతిరేకతను పెంచాయి. ఈ నేపథ్యంలో ఒక కోటి అరవై లక్షలపైగా ఉన్న యువఓటర్లు ఈసారి ఎవరిని గెలిపించబోతున్నారనేది కూడా కీలకంగా మారింది. బిఆర్‌ఎస్ సంస్థాగతంగా బలంగా ఉండటం, అధికారంలో ఉండటం కలిసివచ్చే అంశమైతే ఎన్నడూలేని విధంగా కాంగ్రెస్ బలంగా సమష్టిగా ఎన్నికలలో పోరాటం చేయడం, పార్టీలోకి చేరికలు ఆ పార్టీ విజయ అవకాశాలను మెరుగుపరుస్తుంది. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్‌కి అనుకూల పవనాలు ఉత్తర తెలంగాణలో బిఆర్‌ఎస్‌కి అనుకూలంగా రాజకీయ వాతావరణం ఉన్నట్లుగా కనిపిస్తుంది. హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాదులో మొత్తం 57 శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ బలహీనత ఆ పార్టీ విజయావకాశాలపై ప్రభావం చూపెడితే కాంగ్రెస్ మూడోసారి అధికారంలోకి రాలేకపోవచ్చు. ఒక ప్రాంతీయ పార్టీని జాతీయ పార్టీ ఓడించగలుగుతుందా అనే విశ్లేషణల మధ్య కాంగ్రెస్‌ని ప్రజలు గెలిపించాలని భావిస్తే ఏశక్తి ఆపలేదు. ఏ సమీకరణాలు పనిచేయవు. 50 స్థానాలలో బిఆర్‌ఎస్ గెలిస్తే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. కానీ అదే 50 స్థానాల్లో కాంగ్రెస్ గెలిస్తే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. కాబట్టి తెలంగాణరాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో విజేత ఎవరు ప్రజల మనసు గెలిచి అధికారంలోకి వచ్చేది ఎవరు అనేది డిసెంబర్ 3న వెలువడే ఫలితాలే తేల్చబోతున్నాయి. మార్పు కావాలనుకుంటే కాంగ్రెస్‌కి పాలన కొనసాగాలనుకుంటే బిఆర్‌ఎస్‌కి అవకాశం దక్కుతుది.కెసిఆర్ పదేపదే చెబుతున్నట్లుగా ఎన్నికలలో ప్రజలుగెలవాలి. కానీ స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలలో పార్టీలు గెలుస్తూ ప్రజలు ఓడిపోతూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జాతీయ రాజకీయాలను 2024లోక్‌సభ ఎన్నికలను కూడా ప్రభావితం చేసేవి కాబట్టి తెలంగాణతోపాటు మరొక నాలుగు రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలే దేశవ్యాప్తంగా పతాకస్థాయిలో వినపడుతున్నాయి. ●

# నిరుద్యోగంపై ఎందుకంత విషప్రచారం?

కైలసాని శివప్రసాద్

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో కెసిఆర్ జైత్రయాత్రకు అడ్డుకట్టు వేసి అధికారం చేజిక్కించుకునేందుకు జాతీయపార్టీలు సామ, ధాన, భేద, దండోపాయాలను ప్రయోగిస్తున్నాయి.రాష్ట్రంలోని నిరుద్యోగుల ద్వారా ఈ ఎన్నికల్లో లబ్ధి పొంది అధికారంలోకి వచ్చేందుకు జాతీయ పార్టీలు కొత్తరకం రాజకీయానికి తెరతీయడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రంలో ముప్పైలక్షలమంది నిరుద్యోగులు ఉన్నట్లు తెలియచేస్తున్నాయి. ముప్పై లక్షల మంది నిరుద్యోగుల కుటుంబాల నుంచి ఇంటికి మూడు ఓట్లు వంతున సుమారు కోటి ఓట్లు తమకు లభిస్తే తద్వారా తాము అధికారంలోకి సులభంగా వస్తామని జాతీయ పార్టీలచర్యలు స్పష్టంగా తెలియచేస్తున్నాయి. రాజకీయ పార్టీలు ఈ ఎన్నికల్లో నిరుద్యోగుల ఓట్లు ఆశించడం, వారి ఓట్ల కొరకు ప్రయత్నించడంలో ఎటువంటి ఆక్షేపణ లేదు. నిర్దిష్టమైన ప్రణాళికతో, స్పష్టమైన హామీలతో రాజకీయ పార్టీలు నిరుద్యోగుల ఓట్ల కొరకు ప్రయత్నించాలి. అందుకు పూర్తి వ్యతిరేకంగా జాతీయ పార్టీలు సత్యదూరమైన సమాచారంతో, అస్పష్టమైన హామీలతో, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో నిరుద్యోగుల ఓట్ల కొరకు ప్రయత్నిస్తుండడం ఏమాత్రం ఆమోదయోగ్యంకాదు. నిరుద్యోగం అత్యంత సున్నితమైన అంశం.స్వతంత్ర భారతావని ఆవిర్భావం నుంచి నేటి వరకు దేశం ఎదుర్కొంటున్న సమస్యలలో అత్యంత ప్రధానమైనది నిరుద్యోగం.దేశ జనాభాలో యువత అత్యధిక శాతం ఉన్నారు. దేశాభివృద్ధిలో ఈ యువతదే ప్రధాన పాత్ర అనడంలో ఎటువంటి సందేహంలేదు. అటువంటి ప్రాధాన్యత కలిగిన యువతలో అధికశాతం దేశవ్యాప్తంగా నిరుద్యోగంతో బాధపడుతున్నారు.విద్యాభ్యాసం పూర్తిఅయిన వెంటనే అర్హతకు తగిన ఉద్యోగం పొంది జీవితంలో స్థిరపడాలనియువత అష్ట కష్టాలుపడి వారిని చదివించిన వారి తల్లిదండ్రులు కోరుకుంటారు. ఉద్యోగాల విషయంలో జరుగుతున్న విషప్రచారం దృష్ట్యా ఉద్యోగాల గురించి వాస్తవ పరిస్థితి తెలుసుకోవాల్సిన అవశ్యకత రాష్ట్ర యువతకు ఏర్పడింది. ఉద్యోగాలలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు అని రెండు రకాలుంటాయి. నిరుద్యోగ యువతలో ప్రతిఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాన్నే ఆశిస్తారు. దాన్ని ఎవరూ తప్పుపట్టాల్సిన అవసరంలేదు. అది వారిహక్కు కూడా. కానీ ఇరవై ఎనిమిదిరాష్ట్రాలు ఎనిమిది కేంద్రపాలిత ప్రాంతాలు, నూటా నలభైరెండు కోట్ల జనాభా ఉన్న సువిశాల భారతదేశంలో కేవలం పన్నెండు కోట్లా ఎనిమిది లక్షల ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాల సర్వీసులలో, నలభై ఏడు లక్షల ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉద్యోగాలు నిర్వహిస్తున్నట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అదే విధంగా నాలుగు కోట్లు జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షలా ఎనభైవేల ఉద్యోగులు ఉన్నట్లు అనేక గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఈ గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యపది శాతం కూడా మించడం లేదు. ప్రస్తుతం ఉన్న ఈఉద్యోగులకు సకాలంలో జీతాలిచ్చేందుకు సంబంధిత ప్రభుత్వాలు అష్టకష్టాలు అనుభవిస్తున్నాయి. ఇటీవల దేశంలోని అన్నిరాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్టు గణనీయంగా పెరిగింది.అదే సమయంలో అభివృద్ధితోపాటు అనేకరకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవలసిన అవశ్యకత ప్రభుత్వాలకు ఏర్పడడంతో ఖర్చుకూడా అమాంతం పెరిగింది. పర్యవసానంగా ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకొని కొత్త ప్రభుత్వ ఉద్యోగాలను పరిమితి సంఖ్యలోనే సృష్టించుకోవలసిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వాలకు ఏర్పడింది. దీని ప్రకారం చదువుకున్న ప్రతి ఒక్కరికిప్రభుత్వ ఉద్యోగంకల్పించడం రాష్ట్రప్రభుత్వాలకు సాధ్యం కాదు అని స్పష్టంగా తెలుస్తుంది.వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగాలు రాని ప్రతినిరుద్యోగిఉద్యోగ వయో పరిమితి మించిపోయేవరకు ఎదురుచూడకుండా ప్రైవేట్‌ఉద్యోగం లేదా ఉపాధి లాంటి ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలు చూసుకొని తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాల్సిన పరిస్థితి ప్రస్తుతం అధికంగా ఉంది. ప్రభుత్వం కూడా ఎన్నోస్వయం ఉపాధిపథకాలను ప్రవేశపెట్టి నిరుద్యోగులను ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్నది. ప్రైవేట్ సెక్టార్‌లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరంలక్షలాది ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా రాష్ట్రంలోని ప్రైవేట్ రంగంలో సుమారు లక్షలాది ఉద్యోగ నియామకాలు జరిగినట్లు ఇటీవల సంబంధిత అధికారులు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిరుద్యోగులకు ఆచరణ సాధ్యమైన హామీలు ఇవ్వవలసిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపైఉంది.●

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాలతో బాలలకు భరోసా!

మల్లాడి శ్రీ నగేష్

బాలల హక్కుల వారోత్సవాలు 14 నుంచి 20నవంబర్ వరకు యేటా జరుగుతాయి.ప్రపంచంలో పిల్లల రక్షణ కోసం ఒక పెనుమార్పు ఐక్యరాజ్యసమితి పిల్లల హక్కుల ఒడంబడిక (కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ ది చైల్డ్) పిల్లలహక్కులకు కట్టుబడి ఉంటానని భారతదేశం కూడా దీని మీద సంతకం చేసింది. 1989 నవంబర్ 20 నుంచి ఇది అమలులోకి వచ్చింది. 11 డిసెంబర్ 1992లో భారతదేశం ఈఒప్పందంపై సంతకంచేసింది. ఈ సమావేశాన్ని ఆమోదించిన లేదా అంగీకరించిన దేశాలు అంతర్జాతీయ చట్టానికి కట్టుబడి ఉంటాయి. ప్రతి సంవత్సరం ఆయా దేశాల్లో పిల్లల రక్షణకు తాము తీసుకుంటున్న చర్యలను నివేదిస్తాయి. 196 దేశాలు ఇందులో భాగస్వామయ్యాయి. అయితే చట్టాలు ఎన్నితెచ్చినా, పథకాలు తెస్తున్నా,మార్పులు తెస్తున్నా, భారతదేశ బాల్యానికి ఇంకా విముక్తి జరగడం లేదు. బాల్యం నిత్యం సంక్షోభంలో పడుతూనే ఉంది. అసలు బాలలు ఎంత మంది ఉన్నారు. బడికెళుతున్నవారు ఎంత మంది? బాలకార్మికులు ఎంత మంది?ఉన్నారనే విషయం ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి దేశవ్యాప్తంగా సేకరించే జనాభా లెక్కలప్పుడే తెలుస్తాయి. 2011లో నిర్వహించిన జనాభా లెక్కల తరువాత 2021 నిర్వహించాల్సిన జనాభా లెక్కలు ఈనాటి వరకు నిర్వహించలేదు. కాబట్టి సరైన గణాంకాలు లేవు. పేదరికం, బాలకార్మికత, పిల్లల అక్రమ రవాణా, డ్రాపౌట్స్, పోషకాహారలోపం, సమస్యలతో అప్పటికే అల్లాడుతున్న భారతదేశ పిల్లలకు ఈ కన్వెన్షన్ ఒక ఊరట అయింది. ప్రభుత్వాలు తమ దృష్టిని పిల్లల అంశంపై పెట్టాయి. పిల్లలకు సంబంధించిన అనేక చట్టాలు రూపొందించాయి. ప్రీ- కాన్సెప్టన్, ప్రినేటల్ దయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టం, 1994 అనేది భారతదేశంలో ఆడ భ్రూణహత్యలను ఆపడానికి, భారతదేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని అరికట్టడానికి రూపొందించబడిన భారత పార్లమెంటు చట్టం. ఈ చట్టం ప్రినేటల్ లింగ నిర్ధారణను నిషేధించింది. 2000 సంవత్సరంలో వచ్చిన బాలల న్యాయ చట్టం -2005 కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్, ఇంకా 2006 బాల్య వివాహాల నిరోధక చట్టం అలాగే 2009 విద్యాహక్కు చట్టం , బాలలపై లైంగిక వేధింపుల నిరోధకచట్టం (2012), బాలకార్మిక నిషేధ చట్టానికి అవసరమైన సవరణలు, బాలల న్యాయ చట్టానికి (2205,2015) అవసరమైన సవరణలు ఈ కాలంలో జరిగాయి. ప్రభుత్వాలు జిల్లాస్థాయిలో బాలల పరిరక్షణకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, బాలలన్యాయ మండలిలను ఏర్పాటు చేశాయి. అయితే బంధిత బాలకార్మిక వ్యవస్థను, బాలల అక్రమ రవాణాను నిరోధించడానికి 1976 నాటి బంధిత కార్మిక వ్యవస్థ నిషేధం 1956 నాటి ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్ యాక్ట్ పటిష్టపరచవలసిన అవసరం ఉంది. కన్వెన్షన్‌లో పిల్లల జీవితంలోని అన్ని అంశాలను కవర్ చేసే 54 ఆర్టికల్స్ ఉన్నాయి.



(ఉదాహరణకు పిల్లలను శారీరకంగా, మానసికంగా వేధింపుల నుండి విముక్తులను చేయడం, పిల్లలకు ఆడుకోవడానికి సురక్షితమైన స్థలాల హక్కు, సాంస్కృతిక హక్కులు, విద్యాహక్కు, తగిన గృహాలు, ఆహారం, నీరు, అత్యున్నత స్థాయి ఆరోగ్య ప్రమాణాలు పొందే హక్కు)ప్రతిచోటా ఉన్న పిల్లలందరికీ పౌర,రాజకీయ,ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను నిర్దేశిస్తుంది. ప్రధానంగా 54 ఆర్టికల్స్ లో ప్రతిపాదించిన నాలుగు ప్రధాన హక్కుల గురించి ప్రభుత్వాలు దృష్టి సారించాలి. పిల్లలందరూ బడిబయట కాకుండా పాఠశాలల్లో ఉండాలి. జీవించే, అభివృద్ధి సాధించే హక్కు, పిల్లల స్వతఃసిద్ధ ప్రగతిని పునరుద్ధరించడానికి నాణ్యమైన విద్య,పిల్లలను దోపిడీకి అహింసవైపు పోకుండా కాపాడడం, బాలల అభిప్రాయాలను వినడం వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలోనే ఎదగాలని తద్వారా పిల్లల సమగ్రాభివృద్ధి సాధ్యమని మనందరికి తెలుసు. ఈ ప్రధాన లక్ష్యాలలో బాలల వైద్యహక్కు, దాని స్థితిగతుల విశ్లేషణ, ఈ రంగంలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు తద్వారా పిల్లల సమగ్రాభివృద్ధికి ఎదురవుతున్న అడ్డంకులు ముందుగా తొలగించేలా ప్రయత్నించాలి. సుమారుగా 15 సంవత్సరాల నుండి దేశంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి పిల్లల హక్కులను కాపాడటానికి ఎంతో కృషి జరుగుతోంది. ఫలితంగా సాధ్యమైనంత మేర పిల్లల భవిష్యత్తును బలపరచడానికి అనగా బాలల మరణాలను తగ్గించడానికి, పౌష్టికాహారంతో బాలల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, బడిబయట ఉన్న బాలలను బడిలో చేర్పించడానికి, ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడి సురక్షిత నీరు,సంపూర్ణ ఆరోగ్యంఅందేలా చేయడానికి కృషి ఇంకా జరగాలి. సుస్థిరాభివృద్ధి లక్ష్యం నాలుగు ప్రకారం 2030 సంవత్సరానికి సమ్మిళిత సమానమైన నాణ్యమైన విద్య అందరికి అందించడం, తద్వారా అందరికీ అభ్యసనా అవకాశాలు అనేది ప్రధానలక్ష్యం. ఈలక్ష్యాలు సాధించడానికిప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు కలిసికట్టుగా కృషి చేయాలి. ఈ లక్ష్యాల దిశగా ప్రస్తుతమున్న పరిస్థితులను విశ్లేషించి సంస్కరణ దిశగా అడుగులు వేయడం, చేపట్టిన కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసే యంత్రాంగాలను ఏర్పరచడం పూర్తి నిబద్ధతతో పాఠశాల విద్యకు కొత్తరూపును తీసుకురావడం ప్రధాన లక్ష్యం. దీనికితోడు దశాబ్దాలు గడుస్తున్నా పాఠశాలల్లో 100 శాతం మంది పిల్లలను బడికి తీసుకురాగలిగినా, విద్యాహక్కు చట్టం ద్వారా తప్పనిసరి ప్రాథమిక విద్యాహక్కు అమలు, ప్రణాళికలు 2010 నుండి అమలు జరుగుతున్నా ప్రాథమిక స్థాయి విద్యార్థులు తరగతి స్థాయి అభ్యసాన సామర్థ్యాలు సాధించలేని స్థితిలోఉన్నారనేది గమనార్హం. ఈమధ్యనే మే 2022లో విడుదలైన నేషనల్ అచీవ్మెంట్ సర్వే నివేదిక 2021 ప్రకారం ప్రతి విద్యార్థి ప్రగతి జాతీయ స్థాయిలో ప్రతి సబ్జెక్టులో పై తరగతికి వెళ్తున్నకొద్దీ పిల్లల విద్యాసామర్థ్యాల శాతం తగ్గినట్లు వెల్లడైంది. ఈసమస్యల నుండి బాలలను రక్షించాలంటే ప్రభుత్వంతోపాటు సమాజం, ప్రభుత్వేతర సంస్థలు కలిసి పనిచేయాలి. గ్రామ, పట్టణ స్థాయిలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పరచి బలోపేతంచేయాలి.పిల్లల్లో అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు టీచర్లకు సమగ్ర శిక్షణఅందచేయాలి. స్కూల్ మేనేజ్‌మెంట్లను బలోపేతం చేయాలి. పిల్లలు,తల్లిదండ్రులు, బాలల హక్కుల పరిరక్షణలో అనుసరించాల్సిన వ్యూహాలను, వాటి న్యాయపరమైన అంశాలపై,ప్రభుత్వం అమలు పరుస్తున్న కార్యక్రమాలపై అందరిలో చైతన్యం, అవగాహన కల్పించాలి. తద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించడానికి మార్గం సుగమం అవుతుంది. ●

# గాజాలో కొనసాగుతోన్న ఇజ్రాయెల్ ఉగ్రవేట



## హమాస్ అధినేత హనియా ఇల్లు ధ్వంసం!

**గాజా, నవంబరు 16:** ఇజ్రాయెల్ దళాలు గాజాలో ఉగ్రవాదుల వేటను కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే హమాస్ ఉగ్రవాద సంస్థ కీలక నేత, హమాస్ రాజకీయ అధిపతిగా పేరొందిన ఇస్మాయిల్ హనియా ఇంటిని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) ధ్వంసం చేసింది. ఆయన నివాసంపై ఫైటర్ జెట్‌లతో బాంబుల వర్షం కురిపించింది. ఇస్మాయిల్ హనియా ఇల్లు హమాస్ ఉగ్ర కార్యకలాపాలకు నిలయంగా మారిందని ఐడిఎఫ్ ఆరోపిస్తోంది. హమాస్ సంస్థకు చెందిన సీనియర్ నాయకులు, వ్యూహకర్తలు ఇక్కడే సమావేశమై ఇజ్రాయెల్‌పై దాడి వ్యూహాన్ని రచించినట్లు చెబుతోంది. అయితే, దాడి సమయంలో ఇంట్లో ఎవరైనాఉన్నారా?లేదా? అనే దానిపై స్పష్టత లేదు. హనియా పేరు తొలిసారిగి 1990లో వెలుగులోకి వచ్చింది. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్ యాసిన్‌కు ఇతడు అత్యంత సన్నిహితుడు. రాజకీయ పరమైన సలహాలిస్తూ ఆయనకు కుడి భుజంగా మారాడు. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో అహ్మద్ యాసిన్ హతమైన తర్వాత.. హమాస్‌లో కీలక పాత్ర పోషించాడు. గురువారం జరిగిన దాడుల్లో హనియా నివాసంతోపాటు హమాస్ నౌకాదళానికి చెందిన వివిధ ఆయుధాలనుకూడా ధ్వంసం చేసినట్లు ఐడిఎఫ్ పేర్కొంది. హమాస్‌ను సమూలంగా నాశనం చేయడమే ధ్యేయంగా.. కీలక ప్రాంతాలపై దాడులకు దిగుతోంది. వెతికివెతికి పట్టుకొని మరీ హమాస్ ఉగ్రవాదులను హతమారుస్తోంది. ఈ క్రమంలోనే గాజాలోని అల్-షిఫా ఆస్పత్రిలోకి ప్రవేశించిన ఇజ్రాయెల్ దళాలు .. భారీ ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి.

**అల్-షిఫా ఆస్పత్రిలో ..హమాస్ ఆయుధాలు..!**

అల్-షిఫా ఆస్పత్రిలోని ఎంఆర్ఐ యూనిట్‌లో భారీగా ఆయుధాలు బయటపడ్డాయి. ఈ ఆస్పత్రిని హమాస్ తమ కమాండ్ సెంటర్‌గా వాడుకుంటోందని చెబుతున్న ఇజ్రాయెల్ అందుకు సంబంధించిన సాక్ష్యాలను విడుదల చేసింది. గాజాలోని అల్-షిఫా ఆస్పత్రిలోని ఎంఆర్ఐ భవనంలో పెద్ద ఎత్తున ఆయలుధాలు బయటపడ్డాయి. అందుకు సంబంధించిన వీడియోను ఐడీఎఫ్ తమ ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ఎంఆర్ఐ గదిలో హమాస్‌కు చెందిన పలు బ్యాగులు కన్పించాయి. అందులో ఆయుధాలు, మందుగుండు సామాగ్రి ఉన్నాయి. ఏకే-47, గ్రనేడ్ల వంటి వాటిని అక్కడ భద్రపర్చినట్లుగా తెలుస్తోంది. అల్-షిఫా ఆస్పత్రిలో ఆయుధాలు బయటపడగానే ఇజ్రాయెల్ తమ ఆపరేషన్‌ను మరింత తీవ్రంగా చేసింది. ఈ ఆస్పత్రి కింద హమాస్ ప్రధాన కమాండ్ సెంటర్ ఉందని చెబుతున్న ఇజ్రాయెల్..ఆ టన్నెల్ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ఇక్కడ భారీగా సోదాలు నిర్వహిస్తోంది. నిఘావర్గాల సాయంతో టన్నెల్ ప్రవేశమార్గాన్ని గుర్తించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కాగా.. ఈ ఆస్పత్రిని కూల్చేయాలని ఇజ్రాయెల్ భావిస్తున్న పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆరోపించింది. అల్-షిఫా చుట్టుపక్కన బుల్డోజర్లను మోహరించినట్లు తెలిపింది. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ పోరులో ఆస్పత్రి వద్ద భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ వైద్యశాలలో నీరు విద్యుత్, ఔషధాల సరఫరా నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే, ఆస్పత్రిలో రోగులకు అవసరమైన ఔషధాలను తాము సరఫరా చేస్తున్నామని ఐడీఎఫ్ తెలిపింది.

**'కాల్పుల విరమణకు భారత్ కృషి చేయాలి'**

గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్-హమాస్‌తో చర్చలు జరపాలి పాలస్తీనా రాయబారి అద్నాన్ అబు అల్‌హజా భారత ప్రభుత్వాన్ని కోరారు.హమాస్‌ను లక్ష్యంగా చేసుకుని గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో తమ పౌరుల ప్రాణాలు కోల్పోవడంపై భారత్‌లోని పాలస్తీనా రాయబారి అద్నాన్ అబుఅల్‌హైజా ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇజ్రాయెల్ దాడుల్లో నిత్యం ఎంతోమంది అమాయకులు మృత్యువాత పడుతున్నారని, ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ చేయాల్సిన భారత్ పిలుపు నివ్వాలని కోరారు. అంతేకాకుండా, యుద్ధం కారణంగా దుర్భర జీవితం గడుపుతున్న పాలస్తీనా ప్రజల సమస్యలు ఆయన వివరించారు.40రోజులు ఇంధనం, ఆహారం లేకుండా ఒక దేశాన్ని ఊహించుకోండి. అది ఎంత కష్టంగా ఉంటుంది. కరోనా సమయంలో కూడా ఇలా జరగలేదు. యుద్ధంలో ఎంతో మంది చనిపోయారు. ఎటు చూసినా మృతదేహాలు.. దాని కారణంగా అంటు వ్యాధులు వ్యాపిస్తాయని ఆందోళన చెందుతున్నాం. ఇందుకోసం తక్షణమే కాల్పుల విరమణ ఎంతో అవసరం. దీనికి అంగీకరించేలా ఇజ్రాయెల్-హమాస్‌తో భారత్ దౌత్యపరమైన చర్యలు జరపాలి. ఈ విషయంలో వారిపై ఒత్తిడి తీసుకురావాలి. దీన్ని గురించి గతంలోనూ భారత ప్రభుత్వంతో మాట్లాడాను. అంతేకాకుండా, గాజా ప్రజలకు మానవతా సాయం కోసం సరిహద్దులను తెరవడానికి ఇజ్రాయెల్‌తో దౌత్యపరమైన చర్యలు జరపాలి అని అద్నాన్ అన్నారు.



## చైనాలో ఘోర అగ్నిప్రమాదం 26 మంది మృతి

**బీజింగ్,నవంబరు 16 :** చైనాలో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 26 మంది మరణించారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తర చైనాలోని షాంగ్జీ ప్రావిన్స్‌లోని లిషి జిల్లాలో లియులియాంగ్ నగరంలో ఉన్న ఐదు అంతస్తుల భవనంలో ఓ ప్రైవేటు బొగ్గుగని సంస్థ కార్యాలయం ఉంది. గురువారం ఉదయం సుమారు ఏడు గంటల ప్రాంతంలో భవనం రెండో అంతస్తులో మంటలు చెలరేగాయి. అవి మిగిలిన అంతస్తులకు వ్యాపించడంతో సుమారు 90 మంది సిబ్బంది భవనం లోపల చిక్కుకుపోయారు. మంటల తీవ్రత పెరగడంతో భవనంలోపల ఉన్న వారిలో 26 మంది మృతి చెందారు. మరో 60 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలికి చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రి తరలించాయి. ప్రమాదానికిగల కరాణాలపై విచారణ చేపట్టినట్లు స్థానిక అధికారులు తెలిపారు. చైనాలోని భవన సముదాయాలు, కర్మాగారాల్లో అగ్ని ప్రమాదాలు సర్వసాధారణమైపోయాయి. ఇక్కడ భద్రతా ప్రమాణాలు సరిగా అమలు చేయని కారణంగా తరచుగా పరిశ్రమలు, భవన సముదాయాలోలన అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటూన్నాయి. గతేడాది నవంబరులో అన్యాంగ్ నగరంలోని ఓ కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో 38 మంది చనిపోయారు. అంతకు ముందు ఏడాది అక్టోబరులో షెన్‌యాంగ్‌లో జరిగిన పేలుడులో ముగ్గురు చనిపోగా .. 30మంది గాయపడ్డారు.2015 లో టింజన్‌లోని రసాయనాల గోదాముల్లో జరిగిన వరుస పేలుళ్లలో 175 మంది మృతిచెందారు.

## సిరియా అధ్యక్షుడికి ఫ్రాన్స్ అరెస్టు వారంట్

**పారిస్, నవంబరు 16:** యుద్ధ నేరాలకు పాల్పడ్డారనే అభియోగాలపై సిరియా అధ్యక్షుడు బషర్ అషద్, అతని సోదరుడు, మరో ఇద్దరు సైనిక జనరళ్లపై ఫ్రెంచ్ న్యాయస్థానం బుధవారం అంతర్జాతీయ అరెస్టు వారంట్‌ను జారీ చేసింది. దౌమా, తూర్పు గౌతా ప్రాంతాల్లో తిరుగుబాటుదారుల ఆధీనంలో ఉన్న డమస్కస్ సబర్బన్ ప్రాంతాలపై 2013 ఆగస్టులో రసాయన ఆయుధాలతో జరిపిన దాడుల్లో వెయ్యి మంది మృతి చెందగా, వేలాది మంది గాయపడ్డారు.దీనిపై ప్యారిస్ జ్యుడీషియల్ కోర్టు 2021లో విచారణ ప్రారంభించింది. అధ్యక్షుడు అషద్‌తోపాటు ఆయన సోదరుడు మహెర్ అషద్ దాడులకు బాధ్యులని కోర్టు నిర్ధారించింది.



## సునాక్‌లో నాయకత్వ లక్షణాలు లేవు: బ్రేవర్మన్

**లండన్,నవంబరు 16 :** బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌పై బ్రేవర్మన్ విరుచుకుపడ్డారు. సునాక్ నాయకత్వ లక్షణాలు లేవని.. దేశంలో జరుగుతున్న విద్వేష ర్యాలీపై చర్యలు తీసుకోవడంలో ఆయన ఘోరంగా విఫలమయ్యారని ఆరోపిస్తూ ఓ లేఖ విడుదల చేశారు. కొద్దిరోజుల క్రితం లండన్‌లో పాలస్తీనా మద్దతుదారుల ర్యాలీని నియంత్రించడంలో పోలీసుల తీరుపై బేవర్మన్ విమర్శలు చేయడంతో ఆమెను మంత్రి వర్గం నుంచి తొలగించారు.'ప్రధాని అభ్యర్థిగా మీరు పోటీలో ఉన్నప్పుడు.. పలు అంశాలపై మీరిచ్చిన హామీల కరాణంగానే.. నేను మీకు మద్దతిచ్చాను. వాటిలో అక్రమ వలస చిన్నపడవల ద్వారా బ్రిటన్‌లోని ప్రవేశించే వారి కట్టడి, నార్తర్న్ ఐలాండ్ ప్రొటోకాల్‌తోపాటు పలు కీలక అంశాలకు సంబంధించి మీరు హామీ ఇచ్చారు. కానీ, వాటిని నెరవేర్చడంలో విఫలమమయ్యారు. మీ నిర్ణయాలు పని చేయడం లేదు. ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కొనక ముందే మీ పనితీరును మార్చుకోవాలి. బ్రిటన్‌లో జరుగుతున్న ర్యాలీలు, అతివాదంపై మీరు చర్యలు తీసుకోలేకపోతున్నారు. మీ స్పందన బలహీనంగా ఉంది. ఈ దేశ ప్రధానికి ఉండాల్సిన నాయకత్వ లక్షణాలు మీలో లేవు' అని బేవర్మన్ లేఖలో పేర్కొన్నారు.

## మా నిర్ణయంతోనే చమురు ధరలకు కళ్లెం
### విదేశాంగ మంత్రి జైశంకర్

**లండన్,నవంబరు 16 :** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం ద్వారా అంతర్జాతీయంగా మార్కెట్ ధరలు పెరగకుండా నియంత్రించగలిగామని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు.రష్యా-ఉక్రేయిన్ యుద్ధ సమయంలో భారత్ తన కొనుగోలువిధానాలద్వారా చమురు, గ్యాస్ ధరలు పెరగకుండా అంతర్జాతీయ ద్రవ్యోల్బణాన్ని నియంత్రించగలిగిందన్నారు. ఐదు రోజుల పర్యటన నిమిత్తం బ్రిటన్‌లో పర్యటిస్తున్న ఆయన లండన్‌లో భారత హైకమిషన్ కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా చమురు కట్టడి చేసినందుకు మిగిలిన దేశాలు భారత్‌కు కృతజ్ఞతలు చెప్పాలని వ్యాఖ్యానించారు. 'భారత కొనుగోలు విధానాల ద్వారా అంతర్జాతీయ చమరు, ఇంధన మార్కెట్లు ధరల ఒడిదొడుకులకు గురికాకుండాచేసింది. అంతర్జాతీయ ద్రవ్యోల్బణం అదుపు తప్పకుండా చూసేందుకు ఇది ఉపయోగ పడింది. అందుకు భారత్‌కు ప్రపంచ దేశాలు కృతజ్ఞత చెప్పాలి. ఒకవేళ రష్యానుంచి భారత్ చమురు కొనుగోలుచేయకుంటే.. అంతర్జాతీయ మార్కెట్లలో చమురు విక్రేతల వద్దకే మేము కూడా వెళ్లాల్సి వచ్చేది. అప్పుడు చమురు ధరలు ఊహించనంతగా పెరిగేవి అన్నారు.

# తెలంగాణలో అత్యధిక ద్రవ్యోల్బణం



గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చిదంబరం

### పొరుగు కంటే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు అధికం
### ఇబ్బందులను అధిగమించి తెలంగాణను ఇచ్చాం
### చరిత్ర తెలియని కెసిఆర్.. తెలంగాణ స్టేట్ కాదు.. మద్రాస్ స్టేట్‌లో ఉండేది
### 12 మంది సిఎం అభ్యర్థులు కాంగ్రెస్ నాయకత్వ సమర్థతకు నిదర్శనం
### లిక్కర్ స్కామ్‌లో కవిత పాత్ర తెలియదు
### కాంగ్రెస్ అగ్రనేత, కేంద్ర మాజీ మంత్రి చిదంబరం

**హైదరాబాద్, నవంబరు16,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆర్థికనిర్వహణ,పాలనా వైఫల్యం కారణంగా దేశంలోనే తెలంగాణలోనే అత్యధికంగా ద్రవ్యోల్బణం వుందని కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం అన్నారు. గాంధీభవన్‌లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు తెలంగాణలో జాతీయ సగటు కన్నా ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆవేదన చెందారు. పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు తెలంగాణలోనే అధికంగా వుండటానికి కారణం ఇక్కడి ప్రభుత్వం వ్యాట్ టాక్స్‌ను ఎక్కువ మొత్తంలో విధించడమే అని చిదంబరం అభిప్రాయపడ్డారు. తెలంగాణలో నిరుద్యోగ రేటు పురుషుల్లో 7.8శాతంవుంటే మహిళల్లో 9.5శాతం ఉందని అన్నారు. గ్రామీణ నిరుద్యోగ రేటు జాతీయ సగటు కన్నా తెలంగాణలో ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఒకలక్షా 91వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. 20వేల టీచర్‌పోస్టులు భర్తీ చేయకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలో పిల్లల చదువులు చట్టుబండలైనాయి. టిఎస్ పిఎస్‌సిలో 22లక్షల మంది నిరుద్యోగులు రిజిస్టర్ అయ్యారు వారికి నిరుద్యోగ భృతి చెల్లించడంలో విఫలమైనది ప్రభుత్వం. రాష్ట్రంలో అప్పులు రూ. 3.66 కోట్లకు పెరిగాయి. ఏటేటా అప్పులు భారీగా పెరిగాయి. ఫలితంగా ఒక్కొక్కరిపై 96వేల రూపాయల అప్పు భారంపడింది. దీనితో సంక్షేమ పథకాల అమలు కూడా కష్టంగా మారింది. విద్యవైద్యంకు కేటాయింపులు దారుణంగా పడిపోయాయి. పోషకాహార లోపం తీవ్రంగా వుంది. పివి నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు దేశాభివృద్ధికి కారణమాయ్యాయి. కెసిఆర్ అన్నిరంగాల్లో విఫలమైనారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఒక్క అవకాశంఇవ్వాలి. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి 2009 డిసెంబర్9న చేసిన ప్రకటనతో నాకు తెలంగాణ ప్రజలకు మంచిఅనుబంధం ఏర్పడింది. ఆప్రకటనచేయడం ఇంకా నాకుగుర్తు అని అన్నారు. ఎన్ని ఇబ్బందులుఉన్నా మాటతప్పకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చామని ఆయన తెలిపారు. కెసిఆర్ ఒక్కడే ఉద్యమం చేశాడని అంటే పొరపాటు ప్రజలకి సంబంధం లేదని చెప్పాలని అనుకుంటుంటే తప్పు ప్రజలు ఆయనకు వచ్చే ఎన్నికలలో గుణపాఠం చెప్తారని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ ఉద్యమం ప్రజాఉద్యమం ప్రజల పోరాటం అని చిదంబరం పేర్కొన్నారు.

ఏపి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారు. ఆయన త్యాగం కన్నా కెసిఆర్ దీక్ష గొప్పది కాదని విమర్శించారు. కెసిఆర్‌కు చరిత్ర సరిగా తెలిసి ఉండదు.. తెలంగాణ సేట్ కాదు మద్రాసు రాష్ట్రంగా ఉండేది. తెలుగు మాట్లాడే వాళ్లంతా ఒక రాష్ట్రంగా ఏర్పాటులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. కానీ కెసిఆర్ భిన్నంగా చెప్పారు. కెసిఆర్ అప్పట్లో ఈ విషయంలో నాకు ఏంచెప్పారు నేను ఏం చెప్పాను అనేది మా ఇద్దరికి తెలుసుఅని చిదంబరం అన్నారు. తెలంగాణ బిల్లు పాస్ అవడానికి ముందు బిల్లు పాస్ అయ్యాక ఏం మాట్లాడారో మాకు తెలుసు అని చిదంబరం తెలిపారు. కెసిఆర్ లాగా వ్యక్తుల సామర్థ్యం గురించి మాట్లాను ప్రతీ జనరేషన్‌లో ఓ మంచి నాయకుడు వస్తారు. కాంగ్రెస్‌లో 12 మంది సిఎం అభ్యర్థులు ఉన్నారంటే అది కాంగ్రెస్ బలం మాత్రమే నాయకత్వ సమర్థతకు అది నిదర్శనం అని చిదంబరం అన్నారు. లిక్కర్ స్కామ్‌లో కవిత పాత్ర గురించి తెలియదని ఎఫ్ఐఆర్ చార్జ్‌షీట్ కూడా చదవలేదని ఆయన తెలిపారు.

# నేడు మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో ఎన్నికలు




**భోపాల్, నవంబర్ 16:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సంగ్రామానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రచార పర్వంముగిసింది. 230 అసెంబ్లీస్థానాలకు ఒకే విడతగా నేడు పోలింగ్ జరగనుంది. 230 స్థానాల్లో 2,533 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకొంటున్నారు. దాదాపు 5.6 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకొంటున్నారు. రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఆయా పార్టీలు కీలక నేతలను రంగంలోకి దింపి ప్రచారంతో హోరెత్తించాయి. బిజెపి తరపున ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఇతర కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల సిఎంలు, తదితర నేతలు ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు అవినీతిలో మునిగిపోయాయని, ప్రజాధనాన్ని లూటీ చేశాయని విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే విద్యుత్ కోతలు, నీటి సంక్షోభం, మౌలిక సదుపాయాల లేమి వంటి పరిస్థితులు తలెత్తుతాయని ప్రచారం చేశారు. కాంగ్రెస్ నుంచి ప్రచారం చేపట్టిన ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ఇతర సీనియర్ నేతలు కులగణన, ఒబిసి సంక్షేమం వంటి హామీలను ప్రధానంగా ప్రస్తావించారు. ప్రభుత్వం, సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత, అవినీతి ఆరోపణలు వెరసి ఓటమి భయంతో బిజెపి ఈ సారి పలువురు కేంద్ర మంత్రులు, ఎంపిలను బరిలోకి దింపింది.

శివరాజ్‌సింగ్ చౌహాన్‌పై వ్యతిరేకత నేపథ్యంలో ఆయన్ను సిఎం అభ్యర్థిగా బిజెపి ఫోకస్ చేసినట్లుగా కనిపించలేదు. కమలం పార్టీ ప్రధానంగా మోడీ చరిష్మానే నమ్ముకొన్నది. కాగా, రాష్ట్రంలో బిజెపి 50 శాతం కమిషన్ సర్కార్‌ను నడుపుతున్నది. ధరలు పెచ్చరిల్లిపోయాయని, నిరుద్యోగం పెరిగిందని ప్రతిపక్ష కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేసింది. గత 18 యేళ్ల బిజెపి పాలనలో 250కి పైగా మేజర్ స్కామ్‌లు జరిగాయని ఆరోపిస్తూ ఇటీవల ఒక లిస్టు కూడా విడుదల చేసింది. మరోవైపు బిజెపిలో నేతల మధ్య విభేదాలు కలవరపరుస్తున్నాయి. పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర నేతల తీరుపై మాజీ సిఎం ఉమాభారతి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్ పరిస్థితి మరో విధంగా ఉన్నది. పార్టీలో నేతలు దిగ్విజయ్, కమల్‌నాథ్ మధ్య విభేదాలు ఉన్నాయి. ఇండియా కూటమిలో మిత్రపక్షాలుగా ఉన్న ఎస్పీ, ఆప్, జెడియూ వంటి పార్టీలు విడిగా పోటీచేస్తున్నాయి.

**చత్తీస్‌గఢ్‌లో రెండో విడత 70 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికలు**

చత్తీస్‌గఢ్ అసెంబ్లీ రెండో విడత ఎన్నికలు నేడు జరుగనున్నాయి. 22 జిల్లాల్లోని 70 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. వీటిలో నక్సల్ ప్రభావిత బంద్రనవాగఢ్ నియోజవకవర్గం ఉన్నది. మొత్తంగా 70 స్థానాల్లో 958 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. సిఎం భూపేశ్ బఘేల్ పోటీచేస్తున్న పాటన్ స్థానం ఈ దశలోనే ఉన్నది. దాదాపు 1.63 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 700 సంగ్వారి పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందిగా కేవలం మహిళలే ఉంటారని ఓ అధికారి తెలిపారు. ఈ నెల 7న మొదటి విడతలో భాగంగా 20 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. రెండో దశ ఎన్నికలకు బుధవారం సాయంత్రంతో ప్రచారం ముగిసింది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపి పెద్దఎత్తున ప్రచారం నిర్వహించాయి.



## చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఓ నియంత: బైడెన్

**వాషింగ్టన్, నవంబరు 16:** రెండు అగ్రరాజ్యాల అధ్యక్షులు జోబైడెన్, జిన్‌పింగ్ బుధవారం భేటీ అయ్యారు. ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి (ఎపిఇసి) శిఖరాగ్ర సదస్సులో భాగంగా దాదాపు ఏడేళ్ల తర్వాత ఇద్దరు నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశం తర్వాత బయటకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్‌ను నియంతగానే విశ్వసిస్తున్నానని చెప్పారు. చైనా ప్రభుత్వం, తమ ప్రభుత్వానికి చాలా తేడా ఉంటుందని అన్నారు. జిన్‌పింగ్‌ను నియంతగానే చూస్తున్నారా..? అని ఓ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు ఈ మేరకు సమాధానమిచ్చారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య పోరు నడుస్తున్న నేపథ్యంలో బైడెన్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ యేడాది జూన్‌లోనూ బైడెన్ ఇదే మాట మాట్లాడారు. అప్పట్లోనే బైడెన్ తీరును చైనా ఖండించింది. మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయడం వివాదానికి దారి తీసేలా కనిపిస్తోంది.

## ఏకమయ్యాం.. విజయం సాధిస్తాం: రాహుల్

**జైపూర్,నవంబరు 16 :** రాజస్థాన్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో జైపూర్‌లో ప్రచారానికి కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని సిఎం అశోక్ గహ్లోత్, సచిన్ పైలైట్ సంయుక్తంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా వారినిచూసిన రాహుల్ చిరునవ్వులు కురిపించారు. మనం ఏకమ య్యాం.. రాష్ట్రంలో విజయం సాధిస్తాం. అని అన్నారు. రాజస్థాన్‌లో సీనియర్ నాయకులు అశోక్ గహ్లోత్, సచిన్‌పైలెట్‌కు మధ్య కొద్ది రోజులుగా విభేదాలు నడుస్తున్నాయి. గత ప్రభుత్వం ఏర్పాటులో తనవర్గీయులకు అన్యాయయం జరి గిందని సచిన్ పైలెట్.. సిఎం అశోక్ గహ్లోత్‌పై తిరుగుబాటు యత్నం చేశారు. ఆ తర్వాత ఆయన తన ఉపముఖ్యమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పదవులను కోల్పోయారు. పార్టీ కేంద్ర అధిష్టానం కల్పించుకుని అప్పటికి సద్దుమణిగేలా చేసింది. అప్పటి నుంచి ఇద్దరు నేతల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. రాజస్థాన్‌లో నవంబర్ 25న పోలింగ్ జరగనుంది. ఇప్పటికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయాన్ని తిరగరాస్తామని ధీమాతో ఉంది. అటు.. ప్రతిపక్షం ఈసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తోంది.

## బిజెపి మేనిఫెస్టోలో మహిళా సాధికారతకు పెద్దపీట
### జైపూర్‌లో విడుదల చేసిన పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా



**జైపూర్, నవంబరు 16:** రాజస్థాన్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష బిజెపి కీలకమైన మేనిఫోస్టోని విడుదల చేసింది. బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా పార్టీ నేతలతో కలిసి జైపూర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మేనిఫెస్టో రిలీజ్ చేశారు. బిజెపి మహిళా సాధికారత మీద ఎక్కువగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో జరిగిన పేపర్ లీక్ కేసులను విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి, రాజస్థాన్ బిజెపి అధ్యక్షుడు సిపిజోషి, వసుంధరరాజే, గజేంద్రసింగ్ షెకావత్, సతీష్ పూనియా తదితర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్, మహిళా సాధికారత, పేద, బడుగు బలహీనవర్గాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా మేనిఫోస్టోని రూపొందించినట్లు నడ్డా పేర్కొన్నారు.


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

**NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s)**

**E152300234-** Procurement of 6 Nos. 550HP, 3.3KV, 1000GPM Pontoon mounted Submerged Pump Sets for de-watering in OC Projects along with 5 Years CMC after completion of Warranty Period - 24.11.2023 - 17:00 Hrs.

**E072300221-** Procurement of 27.00X49 - 54PR TL E4 Bias Tyres with O-ring for use on 100T Dumpers -28.11.2023- 17:00 Hrs.

**E042300236-** Procurement of two sizes of Cement Inorganic grout capsules on RC basis for a period of one Year - 06.12.2023 - 17:00 Hrs. **General Manager (Material Procurement)**

**NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.**

**CRP/CVL/BHP/TN-53/2023-24, dt.08.11.2023-** Construction of Steel retaining wall, foundation beds for feeder breakers including connecting gantry and 100T bunker at KTKOC-III , BHP Area, Jayashankar Bhupalpally Dist., Telangana State. Rs. 2,26 ,26,507/- - 22.11.2023- 04:30 P.M.

**CRP/CVL/MNG/ITN-54/2023-24, dt. 06.11.2023-** Construction of 2 X 60 T capacity steel bunkers along with steel retaining wall including foundations at OC-IV section of PKOC, Manuguru Area, Bhadradri Kothagudem Dist., Telangana State. RS.1,01,05,708- 21.11.2023 - 04:30 P.M.

**CRP/CVLIBHPITN-55/2023-24, dt.09.11.2023-** Diversion of BT Road leading from Nagarampalli to Kondarajireddypalli village pertaining to KTKOC-III Project, BHP Area, Jayashankar Bhupalpally Dist., Telangana State. Rs. 2,03,42,935/- - 23.11.2023- 04:30 P.M.

**CRP/CVL/IRG-III/TN-56/2023-24, dt.09.11.2023-** Construction of foundation beds for UG5 and gate belts in underground of Adriyala Longwall Project, Adriyala Projects Area , Godavarikhani, Peddapalli Dist. , Telangana State - 24.11.2023 - 04:30 PM.

**CW/KGM/e-28/2023-24, Dt.08.11.2023-** Providing Coloring works to Yamuna , Saraswathi and Mythri Hostel buildings and repairs to Saraswathi Hostel toilets etc., at S.C.Women's College, Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State. **("Invited under earmarked works - SCCL registered contractors belonging to SC Community only are eligible to participate").** Rs. 35 ,17,151/- - 24.11.2023- 04:00 P.M. **General Manager (Civil)**

**CW/STPP/E-06/T-10(2nd call)/2023-24, Date : 07.11.2023-** Construction of 29 nos. Rain water harvesting structures with Borewells at STPP, Jaipur (V&M), Mancherial District, Telangana State. Rs. 35,40,230/- - 22.11.2023 - 04:30 P.M.

**CW/STPP/E-07/T-11(2ndcall)/2023-24, Date : 07.11.2023-** Miscellaneous civil works in main plant area for a period of one year at STPP, Jaipur (V&M), Mancherial District, Telangana State. Rs.29,02, 118/- - 22.11.2023 - 04:30 P.M.

**CW/STPP/E-08/T-12/2023-24, Date : 07.11.2023-** Miscellaneous civil works in Coal Handling Plant Area at STPP, Jaipur (V&M), Mancherial District, Telangana State for a period of one year. Rs. 33,97,214 - 23.11.2023 - 04:30P.M. **Addl.General Manager (Civil)/ STPP**

**PR/2023-24/ADVT/MP/CVL/STPP/59**

**DIPR.No. 8322-PP/CL/Advt/1/2023-24. Dt: 16.11.2023**

# ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు హైకోర్టులో ఊరట

## తదుపరి ఉత్తర్వుల వరకు అరెస్టు చేయొద్దని ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. సిర్పూర్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా బీఆర్ఎస్, బీఎస్పీ కార్యకర్తల మధ్య జరిగిన గొడవలో కొంత మందిపై ప్రవీణ్ కుమార్‌తో పాటు అతని తనయుడు దాడి చేశారని వారి నుంచి డబ్బులు కూడా తీసుకున్నారని ప్రవీణ్ కుమార్‌పై కేసు నమోదైంది. దీంతో ప్రవీణ్ కుమార్ హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు.

గురువారం విచారణ చేపట్టిన హైకోర్టు .. తదుపరి ఉత్తర్వులు వెలువరించే వరకు ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న విషయం తెలిసిందే. ఈ నెల 30న పోలింగ్ ఉన్న విషయం కూడా తెలిసిందే.

# ఈ ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేయాలి?

## విద్యార్థులు, తల్లిదండ్రులు ఆలోచించుకోవాలి

### కెసిఆర్ ఉద్యోగం ఊడటం ఖాయం: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



గురువారం మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏ వర్గం కూడా బిఆర్ఎస్‌కు ఓటు వేసేందుకు సిద్ధంగా లేరని, అసలు ఈ ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేయాలని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ప్రశ్నించారు. ఓటు వేసే ముందు విద్యార్థులు, తల్లిదండ్రులు ఆలోచించుకోవాలన్నారు. గురువారం మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈసారి కెసిఆర్ ఉద్యోగం ఊడటం ఖాయం అన్నారు. సందట్లో సడేమి యాలా కాంగ్రెస్ దూరుదామని ప్రయత్నం చేస్తున్నా ప్రజలు పట్టించు కోవడం లేదన్నారు. బిజెపి ఈ ఎన్నికలు తెలంగాణ ప్రజల భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయన్నారు. యువత, నిరుద్యోగులకు ఇవే ప్రధాన సమ స్యలు అన్నారు. ఆనాటి ఉద్యమం ఎలా కొనసాగిందో యువత ఈరోజు కెసిఆర్‌ను ఓడించి బిజెపిని గెలిపించాలని ఎదురుచూస్తున్నాయన్నారు. ఉద్యోగాల కోసం ఎదురు చూసి బతుకు భారంగా మారి జీవచ్ఛవంలా మారి బతుకుతున్నారన్నారు. కొలువుల కోసం వచ్చిన తెలంగాణలో కొలువులు రాకుండా పోయాయన్నారు. 2014 నుంచి భర్తీచేస్తామని చెప్పినా కూడా ఇంత వరకు ఆ దిశగా ప్రయత్నం చేయలేదన్నారు. మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. పిఆర్ఎస్ నివేదిక కూడా ఇచ్చింద న్నారు. 50లక్షలకుపైగా నిరుద్యోగులు ఉన్నారన్నారు. ఒక్క గ్రూప్ కూడా వేయలేదంటే కెసిఆర్ చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని, డిఎస్‌సి వేసే పరిస్థితి లేదన్నారు. పదివేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను బయటకు పంపా రన్నారు. తల్లిదండ్రులు కూడా ఆలోచన చేయాలన్నారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ గ్రామ పంచాయతీల ఆధారంగా కొత్త ఉద్యోగాలు ఏవి అంటూ ప్రశ్నించారు. మీ పిల్లలు ఉద్యోగాలు చేయాలా? ఊరికి పోవాలా? రూ.50వేల జీతం దోచుకుని రూ.2000 పెన్షన్ ఇస్తున్నాడన్నారు. నిరుద్యోగులకు కొలువులు రావాలంటే కెసిఆర్ కొలువు పోవాల్సిందే అన్నారు. ప్రపంచంలో ఇంత అబద్ధాల నాయకుడు ఎక్కడా లేడన్నారు. శుక్రవారం అమిత్‌షా వస్తున్నారని, మేనిఫెస్టో విడుదల చేస్తారన్నారు. 18న గద్వాల, నల్గొండ, వరంగల్‌లో బహిరంగ సభలు ఉన్నాయన్నారు. కులగణనకు బిజెపి వ్యతిరేకం కాదని, బిసిలకు న్యాయం జరిగే శాస్త్రీయత కోసమే మా ఆలోచన అన్నారు. రాష్ట్రాలకు కులగణన విషయంలో మోడీ సర్కారు పూర్తి స్వేచ్ఛ ఇచ్చార న్నారు. బిసి సిఎం అంటే సామాజిక న్యాయం, అన్ని వర్గాలకు న్యాయం చేయడమే లక్ష్యం అన్నారు. టిఎస్‌పిఎస్‌సిలో 20 లక్షల మంది యువత పేర్లు నమోదు చేసుకుని ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. వివిధ శాఖలలో 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న విషయాన్ని పిఆర్‌సి నివేదిక స్పష్టంచేసిందన్నారు. 2018 లోనూ కొలువుల విషయం గురించి యువత ప్రశ్నిస్తే నిరుద్యోగ భృతి ఇస్తా మని చెప్పి మోసం చేశారన్నారు. బడ్జెట్‌లో నిరుద్యోగుల భృతి గురించి ప్రస్తావించినా ఎవరికి ఇచ్చిన దాఖలాలు లేవు. ఇలాంటి ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేయాలన్నారు.

## అమరవీరుల స్తూపం వద్ద మంత్రి కెటిఆర్‌తో

# వెంకన్న ఇంటర్వ్యూపై విచారణ జరపాలి

● టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** అమరవీరుల స్తూపం వద్ద మంత్రి కెటిఆర్‌ను గోరటి వెంకన్న ఇంటర్వ్యూ చేసిన అంశంపై ఎన్నికల కమిషన్ విచారణ జరుపాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కొత్త సచివాలయం, అంబేద్కర్ విగ్రహం కనపడేలా షూటింగ్ ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. డ్రోన్ లతో షూటింగ్ చేయడానికి పోలీసులు ఎలా అనుమతి ఇచ్చారని ఆయన అడిగారు. గోరటి వెంకన్న కెసిఆర్‌కి తొత్తుల్లా పనిచేస్తున్నారు. కవులు, కళా కారులకు గోరటి వెంకన్న ఒక మచ్చలా మారారు.

కాంగ్రెస్‌కు అక్కడ ప్రోగ్రాం చేసుకునేందుకు అనుమతి ఇస్తారా అని అన్నారు. మధుయాష్కీ నివాసంలో ఏవిధంగా తనిఖీలు చేస్తారు కానీ బిఆర్ఎస్ బిజెపి నేతల ఇళ్లను తనిఖీ చేయరు. సర్చ్‌వారెంట్ లేకుండా ఎలా మీరు తనిఖీలు చేస్తారని ప్రశ్నించారు. పాతబస్తీల్లో మజ్లిస్‌కు పోలీసులు తొత్తులుగా పనిచేస్తారని ఆయన అన్నారు.

# కాంగ్రెస్, బిజెపి బిసి బిల్లు అంశాన్ని మేనిఫెస్టోల్లో పెట్టాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిజెపి ప్రకటించనున్న మెనిఫెస్టోల్లో బిసిబిల్లు పెట్టి, చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కలిపంచాలనే అంశాన్ని పెట్టాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లు పెడితే చట్టసభల్లో బిసిలకు 50శాతం అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు రిజర్వ్ అవుతాయని దాంతో బిసిలూ అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉంటారన్నారు. గత 35 యేళ్లగా బిసి బిల్లు కోసం ఉద్యమాలు నిర్వహించడంతోపాటు ప్రధానమంత్రులు, కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష నేతలను కలిసి చర్చలు జరిపామని అయినప్పటికీ ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించడం లేదన్నారు. ప్రజాస్వామ్య దేశాలల్లో బిసిలకు జనాభా ప్రకారం విద్యా,ఉద్యోగ రాజకీయ రంగాల్లో వాటా దక్కాలి కానీ మన దేశంలో బిసిలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు.

# బిజెపి నేత విక్రంగౌడ్‌తో పార్టీ అభ్యర్థి రాజాసింగ్ భేటీ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** బిజెపి గోషామహల్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజాసింగ్, ఆ పార్టీకి చెందిన విక్రంగౌడ్ నివాసానికి వెళ్లారు. గురువారం ఎంజె మార్కెట్‌లోకి విక్రంగౌడ్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా తనకు మద్దతు ఇవ్వాలంటూ రాజాసింగ్ కోరారు. 45 నిమిషాలపాటు ఇద్దరు నేతలు పలు అంశాలపై చర్చించారు. రాజాసింగ్ గెలుపుకోసం కృషి చేస్తానని విక్రమంగౌడ్ హామి ఇచ్చారు. కాగా గోషామహల్ టికెట్ కోసం విక్రంగౌడ్ ప్రయత్నించిన సంగతి తెలిసిందే.

# ఎస్ఎస్‌సి పరీక్ష ఫీజు వచ్చే నెల 2కు పెంపు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపునకు గడువును పెంచారు. నేటితో ముగియనున్న గడువును కాస్త డిసెంబర్ 2 వరకు పొడిగించారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే అపరాధ రుసుంతో వచ్చే ఏడాది జనవరి 3 వరకు పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. అపరాధ రుసుం రూ. 50తో డిసెబర్ 12 వరకు, రూ. 200తో డిసెంబర్ 21 వరకు.. అపరాధ రుసుం రూ. 500తో 2024 జనవరి 3 వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు.

## అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ

# రౌడీగ్యాంగ్‌లకు చెందిన 15 మందికి నగర కొత్వాల్ తీవ్ర హెచ్చరిక

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నగరంలో రౌడీల కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్న సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా గురువారం నాడు రెండు రౌడీ గ్రూపులకు చెందిన 15 మంది రౌడీలకు అదనపు మెజిస్ట్రేట్ హోదాలో కోర్టు తరహాలో విచారణ చేబట్టి తీవ్రంగా హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో గల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు హాల్‌లో ఈ విచారణ జరిగింది.

ఎన్నికలవేళ రౌడీలు తోక జాడించకుండా వుండేందుకు ఇప్పటికే పలు చర్యలు చేబట్టిన కొత్వాల్ ఇం దులో భాగంగా రౌడీల కుటుంబీకులకు వారి సమక్షంలోనే కౌన్సెలింగ్ ఇస్తుండడం విదితమే. ఇందులో తీవ్రమైన నేరాలకు సంబంధించి పోలీసు రికార్డులో వున్న బంజారాహిల్స్, చాంద్రాయణగుట్ట ప్రాంతాలకు చెందిన 15 మంది రౌడీ లకు తన కార్యాలయంలో జరిగిన కోర్టు గదిలో విచారించి తీవ్రంగా హెచ్చరించారు. ఏడాది పాటు ఎలాంటి రౌడీ కలాపాలకు పాల్పడబోమని వారి నుంచి బాండ్ తీసుకున్నారు. బంజారాహి ల్స్‌లో సయ్యద్ మజీద్, సయ్యద్ ఐజాజ్ గ్రూపులతో పాటు చాంద్రాయణగుట్టకు చెందిన ఖలీద్ బిన్ అబ్దుల్ సమద్ అల్అమోది, సులేమాన్ బిన్ సయ్యద్ బాం గ్రూపులకు చెందిన రౌడీలకు ఈ కౌన్సెలింగ్

# జోరుగా రెసిడెన్షియల్ ఆస్తుల రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదారాబాద్‌లో రెసిడెన్షియల్ ప్రాపర్టీల రిజిస్ట్రేషన్ జోరుగా సాగుతోంది. ఒక్క అక్టోబర్ నెలలోనే 5,787 రిజిస్ట్రేషన్లు నమోదైనట్లు ఓ సంస్థ తాజా నివేదికలో వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం.. యేడాది ప్రాతిపదికన హైదరాబాద్ నగరంలో రెసిడెన్షియల్ ప్రాపర్టీల రిజిస్ట్రేషన్‌లో 25 శాతం పెరుగుదల కనిపించింది. ఈనెలలో నమోదైన ఆస్తుల మొత్తం విలువ రూ.3,170 కోట్లుగా ఉంది. ఇది కూడా దాదాపు 41 శాతంగా ఉంది.

ఇది అధిక విలువ కలిగిన గృహాల అమ్మకం వైపు మొగ్గు చూపిస్తోంది. హైదరాబాద్ రెసిడెన్షియల్ మార్కెట్లో హైదరాబాద్‌తోపాటు శివారు జిల్లాలైన మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాలు ఉన్నాయి. జిల్లా స్థాయిలో నిర్వహించిన అధ్యయనం ప్రకారం మేడ్చల్ మల్కాజ్‌గిరి స్థిరంగా 43 శాతం గృహవిక్రయాల రిజిస్ట్రేషన్ తో అగ్రస్థానంలో ఉండగా, రంగారెడ్డి జిల్లా 42 శాతం రిజిస్ట్రేషన్లతో ఆ జిల్లాకు దగ్గరలో ఉంది. ఇక అక్టోబర్ 2023లో లావాదేవీలు జరిగిన రెసిడెన్షియల్ ప్రాపర్టీల సగటు ధరలు 6.8 శాతాన్ని నమోదు చేశాయి. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో ఆస్తుల ధరలు వరుసగా 6 శాతం పెరిగాయి. అక్టోబర్లో హైదరాబాద్‌లో నివాస విక్రయాలు ప్రధానంగా 1000 నుంచి 2000 చదరపు అడుగుల ప్రాపర్టీలో ఉన్నాయి. అయితే, ధర రూ.25 నుంచి 50 లక్షల మధ్య ఉంది. ఇక బల్క్ లావాదేవీల కేంద్రీకరణకు మించి గృహ కొనుగోలుదారులు ఖరీదైన ఆస్తులను కూడా కొనుగోలు చేశారు. ఇవి పరిమాణంలో పెద్దవే కాకుండా మెరుగైన సౌకర్యాలను కూడా అందిస్తాయి. ఈ డీల్‌లలో కొన్ని హైదరాబాద్, రంగారెడ్డి మార్కెట్లలో జరిగాయి. వీటిలో ఆస్తులు 3000 చదరపు అడుగుల కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్నాయి. వాటి విలువ రూ.4.5 కోట్లు అని ఆ ఆధ్యయనం వెల్లడించింది.

# సమర్థంగా ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

## ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ అన్నారు. గురువారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో మాస్టర్ ట్రైనర్స్‌కు ఎన్నికల అధికారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ పోలింగ్ విధులు సమర్థవంతంగా నిర్వహించేలా పిఓలకు మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ కల్పించాలని తెలిపారు. పోలింగ్ సందర్భంగా పిఓలకు పూర్తి అవగాహన కల్పించాలని మాస్టర్ ట్రైనర్స్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిజిఇటి-2023 కౌన్సెలింగ్ ఫైనల్ ఫేజ్‌లో 6,491 సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 యూనివర్సిటీల్లోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023కు సంబంధించిన ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయింది. 6,491 సీట్లను కేటాయించినట్టు సీపీటీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతావాహన, పాలమూరు, తెలంగాణ, జేఎన్ టీయు, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాల్లోని వివిధ పీజీ కోర్సుల తోపాటు ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల ప్రవేశాల కోసం కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 11,325 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా.. వారిలో 6,491 మందికి సీట్ల కేటాయించామని సీటు పొందిన వారు ఈ నెల 18 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని కన్వీనర్ తెలిపారు. మొదటి విడత కౌన్సెలింగ్‌కు తేదీలను ప్రకటించిన నేపథ్యంలో వారికి కూడా సీట్ల కేటాయింపు చేశారు. 932 మంది వెబ్‌ఆప్షన్లను ఇవ్వగా.. వారిలో 546 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు కన్వీనర్ తెలిపారు.



నిందితుడు రిజ్వాన్ (ఫైల్)

# బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 25 యేళ్ల కఠిన కారాగార శిక్ష

## నాంపల్లి 12వ ఎంఎంఎస్‌జె కోర్టు సంచలన తీర్పు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి నాంపల్లి 12వ ఎస్ఎంజె కోర్టు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ గురువారం సంచలన తీర్పును ఇచ్చింది. దీంతో పాటు బాధిత బాలికకు ఐదు లక్షల రూపాయల నష్ట పరిహారం అందించాలని, ఈ కేసులో ఐదు వేల రూపాయల జరిమానా కూడా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ మీడియాకు వెల్లడించారు. పాత బస్తీలోని చాంద్రాయణగుట్టలో 11 ఏళ్ల బాలిక రాత్రి వేళ తండ్రితో పాటు నిద్రిస్తుండగా అదే ప్రాంతానికి చెందిన షేక్ రిజ్వాన్ (35) గత ఏడాది (2022) డిసెంబర్ 12వ తేదీన బలవంతంగా ఇంట్లో చొరబడి, బాలిక నోరు నొక్కి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం నిందితుడు పారిపోగా మరుసటి రోజు ఉదయం బాలిక తల్లి గ మనించి దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా మొదట చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేశారు. ఆ తరు వాత ఈ కేసును కొత్తగా ఏర్పాటైన బండ్లగూడ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు. అనంతరం ఈ కేసు సిసిఎస్‌కు బదిలీ అయ్యింది. ఈ కేసు విచారణను సిసిఎస్ చేబట్టిన తరువాత నిందితుడిపై స్వల్ప వ్యవధిలోనే ఛార్జిషీట్ దాఖలు చేశారు. దీనిపై నాలుగు నెలలుగా నాంపల్లి 12వ ఎంఎంఎస్‌జె కోర్టులో వాదనలు జరిగాయి. దీనిపై న్యా యమూర్తి అనిత తీర్పు ఇస్తూ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన రిజ్వాన్‌కు 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. ఐదు వేల జరిమానా విధించారు. దీంతో పాటు బాధిత బాలికకు నిందితుడు రూ. ఐదు లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని ఆమె ఆదేశించారు. ఈ కేసులో కేవలం 11 నెలలలోనే నింది తుడికి కఠిన కారాగార శిక్ష పడేలా చేసిన సిసిఎస్ పోలీసులను సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా అభినందించారు. ఈ కేసులో దర్యాప్తు అధికారిగా కెఎన్ ప్రసాద్ వర్మ వ్యవహరించగా పబ్లిక్ ప్రాసి క్యూటర్‌గా రాంరెడ్డి వ్యవహరించారు. ఈ కేసులో భరోసా కేంద్ర డిసిపి కవిత, ఎసిపి ప్రసన్న లక్ష్మి, ఇన్‌స్పెక్టర్ జోత్స్నలు బాధిత బాలిక కుటుంబానికి అండగా నిలిచారు.

# ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్ష, కౌన్సిల్ పదవులకు కె.రాజిరెడ్డి రాజీనామా

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 16, ప్రభాతవార్త:** ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్ష, కౌన్సిల్ పదవులకు కె.రాజిరెడ్డి రాజీనామా చేశారు. నాలుగేళ్ల నుంచి ప్రభుత్వం ఆర్టీసిలో యూనియన్‌లను అనుమ తించక పోవడం వల్ల కార్మికులపైన పనిభారాలు పెంచడం, వేధించడం అక్రమ ట్రాన్స్ ఫర్, అక్రమ సస్పెన్షన్‌లు, రెండు వేతన సవరణలు చేయక పోవడం దారుణమని అన్నారు. 10 సంవత్సరాల క్రితం వేతనాలతో పనిచేస్తున్న యాజమాన్యం, ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని ఎఐటియుసి రెండు సార్లు నిర్ణయించడం జరిగిందని, ఒకసారి కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద మరొకసారి ఇందిరా పార్కు వద్ద చేయాలని నిర్ణయించామని, కాని పోరాట కార్యక్రమాలు చేయలేదన్నారు. ఈ నియంతృత్వ ప్రభుత్వంలో అప్రజాస్వామ్య ప్రభుత్వంలో ట్రేడ్ యూనియన్‌లు లేకుండా చేసిన ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నిరసన తెలపాలని, కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని మెసేజ్ ఇవ్వడానికి ఎల్‌బి.నగర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశానన్నారు.

# చేసింది ఏమీలేదు.. అంతా సున్నా!

## మూవీ అసోసియేషన్ ప్రెసిడెంట్‌పై ప్రకాష్‌రాజ్ సీరియస్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు (మా) ప్రెసిడెంట్‌గా మంచు విష్ణువర్ధన్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు అవుతున్నా చేసింది ఏమీ లేదని సీనియర్ విలక్షణ నటుడు ప్రకాష్‌రాజ్ వ్యాఖ్యానించారు. విష్ణు పనితీరు సున్నా అని విమర్శించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ మంచు విష్ణు మూవీ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఇప్పటివరకూ ఒక్క జనరల్ బాడీ మీటింగ్ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. ప్రధాన హామీ అయిన మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు భవనాన్ని నిర్మాణం కూడా పూర్తి కాలేదన్నారు. ఆయన్ను ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్న సభ్యులు ఇప్పుడు ఆలోచించాల్సి ఉందని చెప్పారు. కాగా వ్యాఖ్యలు చిత్ర పరిశ్రమలో హాట్‌టాపిక్‌గా మారాయి.

# మాదిగ రిజర్వేషన్ ఉద్యమాన్ని బిజెపికి తాకట్టు పెట్టొద్దు

## ఎంఆర్‌పిఎస్ ఫౌండర్ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** గత 30 యేళ్లుగా ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జరగుతున్న వర్గీకరణ పోరాటం అనేకమంది యువకుల ప్రాణ త్యాగాలు సైతం జరిగినప్పటికీ నాయత్వ అనాలోచన విధానంతో వర్గీకర ణకు దూరమైందని ఎంఆర్‌పిఎస్ ఫౌండర్ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు.

ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పిన బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు అవు తున్నా ఇప్పటివరకు పార్లమెంట్‌లో వర్గీకరణ అంశాన్ని ప్రస్తావించలేదన్నారు.

కానీ తెలంగాణ ఎన్నికల సమయంలో మాదిగల సభకు వచ్చి వర్గీకరణ కోసం ఒక కమిటీని నియమిస్తామని చెప్పడం అంటే వర్గీకరణ అంశంపై బిజెపి చిత్తశుద్ధి ఏపాటిదో మరోసారి బయటపడిందన్నారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉషా మెహారా కమిషన్ వేసి వర్గీకరణ అవసరం అన్న అంశాన్ని పార్లమెంట్‌కు సమర్పించిందని, కానీ మోడీ మళ్లీ కమిటీ ఏర్పాటు చేస్తామనడం వెనక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.

# మిర్యాలగూడ ఎమ్మెల్యే అనుచరుల ఇళ్లల్లో ఐటి సోదాలు



వైదేవికాలనీలోని ఓ నివాసంలో సోదాల నిర్వహణకు వెళుతున్న ఐటి అధికారులు

● పలు రైస్ మిల్లుల్లో ఐటి అధికారుల హల్‌చల్

**మిర్యాలగూడ, నవంబరు 16, ప్రభాతవార్త:** మిర్యాలగూడ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భాస్కర్ రావు టార్గెట్ చేస్తూ పలుచోట్ల ఆదాయ పన్నుశాఖ అధికారులు గురువారం తెల్లవారుజాము నుండి సోదాలు చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో క్షణం తీరికలేని అధికార బిఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావును టార్గెట్ చేస్తూ ఆయన ప్రధాన అనుచరుల ఇండ్లల్లో సోదాలు చేపట్టారు. 40 ఐటి బృందాలు ఏకకాలంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రధాన అనుచరుడు, ప్రముఖ వ్యాపారవేత్త వింజం శ్రీధర్‌ని టార్గెట్ చేస్తూ ఆయన నివాసం ఉండే పట్టణంలోని వైదేవి కాలనీలోని ఆయన ఇంట్లో సోదాలు చేపట్టారు. అదే విధంగా ఆయన వ్యాపార భాగస్వామిగా ఉన్న త్రిపురారం మండలంలోని శ్రీవెంకటసాయి సాల్వెంట్ అయిల్‌మిల్లులో సైతం సోదాలు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిడమనూరు, హైద్రాబాద్, మిర్యాలగూడల్లో ఐటి సోదాలు గోప్యంగా జరగడంతో అధికార పార్టీలో గుబులు మొదలైనట్లు విమర్శలు వినవస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ప్రధాన అనుచరులైన వైదేవికాలనీలో నివాసముంటున్న యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చౌగాని బిక్షంగౌడ్, రాజేంద్రప్రసాద్, పయిడిమర్రి నర్సి ంహ్మారావులతో పాటు పలువురి ఇండ్లపై, అదే విధంగా రైస్‌మిల్లర్స్ యాజమానులు బండారు కుశలయ్య, రంగా రంజిత్ ఇండ్లతో పాటు వారి యాజమాన్య భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న మహాతేజ, ఎంఆర్‌ఐ రైస్‌మిల్లుల్లో ఐటి అధికారులు సోదాలు చేపట్టారు. నిడమనూరు మండలంలోని శాఖాపురంలో భాస్కర్‌రావు బంధువుల ఇండ్లల్లో సోదాలు చేపట్టారు. అదే విధంగా అనుముల మండలం పాలెం వద్ద గల వజ్రతేజ రైస్‌మిల్లు యాజమాని చిట్టిపోలు యాదగిరి రైస్‌మిల్లు, ఇంట్లో ఐటి అధికారులు సోదాలు చేపట్టారు. ఐటి అధికారులు పలు బృందాలుగా విడిపోయి తాము నిర్ధేశించుకున్న ప్రాంతాల్లో రాత్రి పొద్దుపోయే వరకు ఐటి సోదాలు నిర్వహించారు. ఐటి అధికారులు సోదాలు చేసే సంస్థల, ఇండ్ల సమీపంలోకి ఎవరిని అనుమతించడం లేదు. స్థానిక పోలీసుల సహకారంతో వివిధ ప్రాంతాలకు చెందిన ఐటి అధికారులు అయా వ్యాపార, వాణిజ్య సంస్థల్లో నిర్వహించే దస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సోదాల వివరాలు వెల్లడించేందుకు అధికారులు అందుబాటులోకి రాలేదు.

**ఐటి దాడులకు నాకేమి సంబంధం లేదు: ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం అన్నప్పరెడ్డిగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఐటిదాడుల గురించి స్పందించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ ఐటి సోదాలతో తనకేమి సంబంధం లేదని, నాపైన ఐటి అధికారులు సోదాలు జరిపితే నేను ఎందుకు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఐటి సోదాలను తనకు అంటకడుతున్నారని పేర్కొన్నారు. ఎక్కడో వ్యాపారస్తులపై ఐటి దాడులు చేస్తే నాకేమి సంబంధమన్నారు. నా బంధువులు, నా కుమారుల ఇండ్లలో ఎలాంటి ఐటి సోదాలు జరగలేదని, వాటిపై సామాజిక, ప్రచార మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తమన్నారు.

## నిబంధనలను ఉల్లంఘించిన

# 13 రియల్ ఎస్టేట్ సంస్థలకు షోకాజ్ నోటీసులు

● రేరా చైర్మన్ ఎస్.సత్యనారాయణ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** నిబందనలకు విరుద్ధంగా వ్యవహారించిన 13 రియల్ ఎస్టేట్ సంస్థలకు షోకాజ్ నోటీసులు జారిచేసినట్లు తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రేరా) చైర్మన్ డా.ఎన్.సత్య నారాయణ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన జారీచేశారు. నీమ్స్ బోరా గ్రూప్, ఎక్స్‌లెన్స్ ప్రాపర్టీస్, ప్రెస్టీజ్ గ్రూప్ ప్రాజెక్టు, సనాలీ గ్రూప్, అర్బన్ యార్డ్స్, హ్యాపి డ్రీమ్స్, విరతా డెవలపర్స్, రివెండల్ ఫామ్స్, కావూరి హిల్స్, సెవెన్ హిల్స్, బుల్‌డాక్స్, సుముధుర ఇన్‌ఫ్రా ప్రాజెక్టు సంస్థలకు నోటీ జారీ చేసినట్లు తెలిపారు. రేరా రిజిస్ట్రేషన్ లేకుండా మార్కెటింగ్ చేస్తున్నట్లు గుర్తించి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రేరా అనుమతి ఉన్నప్పటికీ ఆ నెంబరు లేకుండా ప్రకటన జారీ చేస్తున్న జేబీస్ నేచర్ వ్యాలీ, జేబి ఇన్ ఫ్రా సంస్థలకు నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు.

రిజిస్ట్రేషన్ లేకుండా ఏజెంట్లుగా వ్యాపారం చేస్తున్న ముగ్గురికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు. 15 రోజుల్లోగా వివరణ ఇవ్వని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రకటనలో పేర్కొన్నారు.

# న్యూస్‌క్లిక్ వివాదం.. అమెరికన్ మిలియనీర్‌కు ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, నవంబరు 16 :** భారత్‌కు చెందిన ఆన్‌లైన్ వార్తల పోర్టల్ న్యూస్‌క్లిక్ కేసులో అమెరికా మిలియనీర్ నెవిల్లే రాయ్ సింగంకు నేపథ్యంలో ఈడీ రెండోసారి సమన్లు జారీ చేసింది. న్యూస్‌క్లిక్ వివాదంలో తనపై వచ్చిన ఆరోపణలు నెవిల్లే ఇప్పటికే ఖండించారు. చైనా




ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సమన్లు జారీ చేసింది. చైనాకు అనుకూలంగా కథనాలు రాసేందుకు న్యూస్‌క్లిక్‌కు బీజింగ్‌నుంచి నిధులు అందుతున్నాయని ఈ ఏడాది ఆగస్టులో అమెరికా పత్రికలు కథనాలు వెలువరించాయి. నెవిల్లేరాయ్ సంగం, ఆయనకు చెందిన న్యూస్‌క్లిక్ ప్రమాదకరమైనవి అందులో అభివర్ణించాయి. దీనిపై కేసు నమోదుచేసి, సోదాలు చేపట్టిన ఈడీ. కొన్ని ఆస్తులను జప్తు చేసింది. తాజాగా మనీలాండరింగ్ చట్టం కింద భారత విదేశాంగ ద్వారా చైనాలోని షాంఘైలో ఉన్న నెవిల్లే రాయ్ సింగంకు నోటీసులు పంపింది. ఆయన వాదనను రికార్డు చేసేందుకు ఢిల్లీ కోర్టు అనుమతించిన నుంచి నిధులు అందుతున్నాయనే ఆరోపణలతో 2021 సెప్టెంబరులో ఢిల్లీలోని న్యూస్‌క్లిక్ కార్యాలయంలో ఈడీ సోదాలు చేసింది. అనంతరం న్యూస్‌క్లిక్ ఎడిటర్ –ఇన్–చీఫ్‌ప్రమీర్ పురకాయస్థ సహా 25 మంది వాంగూల్మాన్ని నమోదుచేసింది. రెండు నెలల క్రితం ఈడీ ఇచ్చిన సమాచారంతో ఢిల్లీ పోలీసులు ఉగ్రవాద వ్యతిరేక చట్టం ఉపా కింద కేసు నమోదు చేశారు. అనంతరం ప్రమీర్‌ను అరెస్టు చేశారు. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం నిబంధనలను ఉల్లంఘించిందని సీబీఐ (సిబిఐ) కేసు నమోదు చేసి ప్రబీర్ నివాసం, క్యాలయాల్లో తనఖీలు నిర్వహించి ఆస్తులను జప్తు చేసింది.

# ఆ పది సెగ్మెంట్లలో గెలిచేదెట్లా?

## తలపట్టుకుంటున్న కాంగ్రెస్ వర్గాలు
## బిఆర్ఎస్‌లో చేరిన వారితో సమస్య

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త :** ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో అధి కారం చేపట్టబోతున్నామని ధీమా వ్యక్తం చేస్తు్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వానికి ఆ 10 నియోజక వర్గాలలో గెలుపు ప్రతిష్టాత్మకంగా మారింది. అందుకు కారణం లేకపోలేదు. అక్కడ కాంగ్రెస్ పార్టీ టికెట్టు ఆశించి భంగపడిన నేతలు పార్టీ ఫిరాయించడమే కారణంగా చెప్పవచ్చు. గడచిన కొన్నేళ్లుగా వారు కాంగ్రెస్ పార్టీ కోసం అహోరాత్రులు పని చేసిన వారిగా గుర్తింపు ఉంది. టికెట్ దక్కకపోవడంతో ఏకంగా బిఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీని ఖంగు తిని పించారు. వీరంతా పెద్దయెత్తున కాంగ్రెస్ ఓట్లు చీల్చే అవకాశం ఉన్నందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో ఆందోళన మొదలైందని చెప్పవచ్చు. వారు తమ పార్టీలో చేరక ముందు గెలుపుకోసం తీవ్రంగా కష్టపడాల్సిన పరిస్థితి బిఆర్ఎస్‌కు ఉండేది. కానీ ప్రస్తుతం తమ పరిస్థితి మారిందని, గెలుపు అవకాశాలు మెరుగయ్యాయని బిఆర్ఎస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అశ్వారావుపేట టికెట్‌ను తాటి వెంకటేశ్వర్లు ఆశించారు. కానీ ఆదినారాయణ పార్టీ కేటాయించింది. అదే విధంగా సత్తుపల్లి టికెట్ తనకే దక్కుతుందని సంభాని చంద్రశేఖర్ గంపెడాశతో ఉన్నారు. కానీ, పార్టీలో ఆయన కంటె జూనియర్ అయిన ఎం రాగమయికి కేటాయించారు. కొత్తగూడెం టికెట్ ఎడవల్లి కృష్ణ దక్కుతుందనుకున్నారు. కానీ పొత్తులో భాగంగా సిపిఐకి కేటాయించారు. జూబ్లిహిల్స్ సెగ్మెంట్ టికెట్ విషయంలో విష్ణువర్ధన్ రెడ్డికి నిరాశే మిగిలింది. అక్కడ స్టార్ క్రికెటర్ అజహరుద్దీన్ టికెట్ దక్కించుకున్నారు. నాగర్ కర్నూల్ టికెట్‌ను నాగం జనార్ధన రెడ్డికి కాకుండా కొత్తగా పార్టీలో చేరిన కె రాజేశ్ రెడ్డికి ఇవ్వటంతో అనివార్యంగా ఆగర్భ శతృవు అనుకున్న కేసీఆర్ పార్టీలో చేరటం సంచలనం సృష్టించింది. ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతనకలు జరుగుతున్నాయని కేసీఆర్‌పై నాగం హైకోర్టులో కేసులు వేసిన విషయం తెలిసిందే. మునుగోడు టికెట్ పాల్వాయి స్రవంతికి కాకుండా ఒకరోజు ముందు పార్టీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కేటాయించారు. మల్కాజిగిరి టికెట్‌పై ఆశలు పెట్టుకున్న నందికంటి శ్రీధర్‌కు కాకుండా బిఆర్ఎస్ నుంచి వచ్చిన మైనంపల్లి హన్మంతరావుకు ఇచ్చారు. జడ్చర్ల లేదా నారాయణపేట టికెట్‌ను ఆశించిన ఎర్ర శేఖర్‌కు టికెట్ ఇవ్వకుండా మొండి చేయి చూపించారు. చెన్నూరు టికెట్ తనకు కాకుండా మాజీ ఎంపి జి వివేక్ ఇస్తున్నారని బోడజనార్ధన్ పార్టీ ఫిరాయించారు. అదే విధంగా గద్వాల టికెట్ తనకే వస్తుందని డిసిసి అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి అనుకున్నారు. ఈ టికెట్‌ను బిఆర్ఎస్ నుంచి పార్టీలో చేరిన సరితా యాదవ్‌కు కేటాయించారు. కాంగ్రెస్ టికెట్టు దక్కని వారంతా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గాల కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్న అభ్యర్థులకు తమ మాజీ నేతల ఫిరాయింపులు గెలుపుకు ప్రతిబంధకంగా మారాయనే ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వీళ్లే గాక కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడిన నేతలు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకునే పరిస్థితి ఏర్పడడం తమ పార్టీ నేతల నిర్వాకమేనని కాంగ్రెస్ నేత ఒకరు చెప్పారు.

# రైతులను నట్టేట ముంచిన నకిలీ విత్తనాలు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త :** అన్నదాతలను నకిలీ వ్తితనాలు నట్టేట ముంచుతు న్నాయి. తెలంగాణలో కోతలు కోసే సమయం వచ్చినా వివిధ జిల్లాల్లో వరి చేలల్లో సగం పంట మాత్రమే కాపునకు వస్తుండటం రైతుల కంట నీరు తెప్పిస్తోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 1224 రకానికి చెందిన వరి విత్తనాలను కొందరు రైతులు కొనుగోలు చేశారు. మంగళ సీడ్ 1224 రకంలో నకిలీ సీడ్‌లో లాట్ నెంబరు 7796, 7792/3ని కొనుగోలు చేశారు.


150 రోజుల కాలం కలిగిన ఈ విత్తనాలు ఇప్పటికే కోతకు రావాల్సి ఉంది. కానీ చేలల్లో సగం పంట కోతకు రాగా, మరి కొంత ఇప్పుడే పిలకలు వేస్తుండటం గమనార్హం. దీంతో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయినట్లు పలువురు వాపోతున్నారు. వరి చేలుకు పెట్టి పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు కన్నీటి పర్యాతమవుతున్నారు. ఎకరానికి దాదాపు 30 వేల రూపాయలు నష్టపోయినట్లు రైతులు చెబుతూన్నరు.

ఈ విధంగానే వరంగల్ జిల్లా నర్సంపేట్ నియోజకవర్గంలోని చెన్నారావుపేట్ మండలం లోని తిమ్మారాయ పాడ్ గ్రామస్తులు, నర్సంపేట్ పట్టణంలోని ద్వారకపేట్‌కు చెందిన రైతులు పెద్ద మొత్తంలో 1224 వరి విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేశారు. అయితే పొలాల్లో ఇంత వరకూ పంట చేతికి రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సాగు చేసిన చేలో సగం కంకులు వేయడంతో తాము నకిలీ విత్తనాలు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. దీనిపై సంబంధిత రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# ధరణితో రైతులకే అధికారం

- కాంగ్రెస్ నాయకులు అబద్ధాలాడుతున్నారు
- నర్సాపూర్ నియోజకవర్గాన్ని వజ్రం తునక చేస్తా: ముఖ్యమంత్రి కెసిఆర్



నర్సాపూర్‌లో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్

**నర్సాపూర్, నవంబరు 16, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ప్రజాఆశీర్వాద సభను నిర్వహిం చగా ఈ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. మన తలరాతను నిర్దేశించేది ఓటు ఒక ఆయుధమని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు.

మంచి చెడులను చూసి మంచి అభ్యర్థులను ఎన్నుకోవాల న్నారు. అదేవిధంగా పార్టీల చరిత్రను చూసి కూడ ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు 24 గంటల కరెంటు వేస్ట్ అంటున్నారని అన్నారు.

24 గంటల కరెంటు ఇచ్చె ప్రభుత్వం కావాలా మూడు గంటల కరెంటు ఇచ్చె ప్రభుత్వం కావాలాఅని ప్రజలను అడిగారు. ధరణి పోర్టల్ ద్వార ప్రభుత్వం దగ్గర ఉన్న అధికారాలను రైతులకిచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాని దేనన్నారు.

రాహుల్‌గాంధీ ధరణిని బంగాళ ఖాతంలో కలుపుతాననడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ నాయకులు పచ్చిఅబద్దాలు మోసపూరిత మాటలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గాన్ని వజ్రం తునకలా తయారు చేస్తానని ఆయన అన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తనకు అత్యంత సన్నిహి తుడని ఆయనకు రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తానన్నారు.

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల వారిని గౌరవిస్తు ముందుకు సాగే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపిస్తే నర్సాపూర్ నియోజకవర్గం ను మరింతగా అభివృద్ధి చెందుతుందని దీనికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆశీస్సులు ఉండాలని ప్రతి కార్యకర్త ప్రజలందరు అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో సునీతారెడ్డిని గెలిపించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేం దర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రామ్‌రెడ్డి, రఘుత్తోంరెడ్డి, జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా పరిషత్ చైర్మన్ హేమలతశేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, ఫైడి శ్రీధర్ గుప్త, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగచంద్ర శేఖర్, నాయకులు సత్యంగౌడ్, మాచునూరి మల్లేష్‌యాదవ్, బిక్షపతి, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాటలే ఎన్నికల అస్త్రాలు

- ప్రత్యర్థులే లక్ష్యంగా వెరైటీ సాంగ్స్
- ఓటర్లలోకి వెళ్లేలా పార్టీల పదునైన బాణాలు
- కొత్త పుంతలు తొక్కుతున్న ఎన్నికల ప్రచారం

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ప్రత్యర్థులపై పాటలే అస్త్రాలుగా ప్రచారం చేస్తున్నాయి. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన సమయంలో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ హయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తిన గొంతుక ఇప్పుడు రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారాల్లోనూ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఓటర్లను ఆకట్టుకుని, వారికి దగ్గరవడానికి పాటల్లో పదునైన పదాల బాణాలను వదులుతున్నాయి. పాటల రూపంలో ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు, తమ గొప్పతనాలపై ప్రజల్లోకి విస్తృతంగా వెళుతున్నాయి. పాటల్లో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. మేనిఫేస్టోలో పేర్కొన్న పథకాలు, హామీలు, అభివృద్ధి, ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు, విమర్శలు, అక్రమాలు, అవినీతిత పాటు, తమను గెలిపిస్తే ఏం చేస్తామనే అంశాలను పాటల రూపంలో పొందుపరచి ప్రజల్లోకి వదులుతున్నాయి. తమ ప్రత్యర్థులను ధీటుగా ఎదుర్కోనేందుకు పార్టీల స్థాయిలోనే కాకుండా నియోజకవర్గాల వారీగా అభ్యర్థులు సైతం సొంతంగా పాటలను ఎన్నికల ప్రచారాల్లో ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గులాబీల జెండాలే వర్సెస్ గులాబీల దొంగలే అని ఒక పార్టీలపై మరొక పార్టీ విమర్శనాస్త్రాలను ప్రయోగిస్తున్నాయి. అలాగే బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన గులాబీల జెండాలే రామక్క వంటి పాటలు ఎన్నికల ప్రచారాల్లో దుమ్ము రేపుతున్నాయి. తమ హయంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, వాటి ఫలితాలు, వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, రైతులు, బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల ప్రజలకు చేసిన మేలు, తద్వారా జరిగిన మేలు తదితర వాటితో పాటు, ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన పాటలతో ప్రజల్లో ప్రచారం చేస్తోంది. ఇక ప్రధాన ప్రతిపక్ష పార్టీలు బిజెపి, కాంగ్రెస్‌లు అయితే బీఆర్ఎస్ పార్టీ కుటుబ పాలన, అవినీతిని ఎండగడుతూ సెటైరికల్‌గా గులాబీల దొంగలే రామక్క అంటూ మరో పాటను విడుదల చేశాయి. అంతేకాకుండా ఇటువంటి పాటలతో రాజకీయ పార్టీలు సోషల్ మీడియాను సైతం ప్లాట్‌ఫాంగా చేసుకుని ముందుకు దూసుకుపోతున్నాయి. మరోపక్క నియోజకవర్గాల స్థాయిలో ఒక్కో అభ్యర్థి సొంతంగా రకరకాల పాటలను ప్రజల్లోకి వదులుతున్నారు. తమ నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధిని గూర్చి బిఆర్ఎస్ అభ్యర్థులు పాటల రూపాల్లో ప్రచారం చేస్తుండగా, స్థానిక సమస్యలు, అవినీతిపై ప్రశ్నిస్తూ ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు పాటలను విడుదలు చేస్తు ప్రజలను తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి.

## 'స్కిల్' కేసు: చంద్రబాబు పిటిషన్‌పై

# హైకోర్టు తీర్పు రిజర్వు



## బెయిలు పిటిషన్‌పై వాదనలు పూర్తి

**విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో గురువారం వాదనలు ముగిసాయి. ఆ వెంటనే ఈ కేసులో తీర్పును రిజర్వు చేసినట్లు హైకోర్టు ధర్మాసనం ప్రకటించింది. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌లో నిన్న వాదనలు విన్న తరువాత విచార ణను ఈరోజుకు వాయిదా వేసింది. అంతకు ముందు చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులపై హైకోర్టుకు ఆయన న్యాయవాదులు వైద్యుల నివేదిక అందించారు. ఈ నివేదికలో చంద్రబాబు గుండె విస్తరించదనే సమాచారంతో పాటు, ఇతర ఆరోగ్య సమస్యలపై పలు సూచనలు చేసింది. ఈ నేప థ్యంలో నేడు ఈ కేసు విచారణ సందర్భంగా సిఐడి తరపున అదనపు అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చంద్రబాబు ఆరోగ్యంపై వైద్యులు ఇచ్చిన నివేదికలపై అనుమానాలను వ్యక్తం చేసారు. వైద్య నివేదికలోని అంశాలను బట్టి పరిశీలిస్తే చంద్రబాబు ఆరోగ్య స్థితిపై అసంబద్ధత కన్పిస్తోందన్నారు.

ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అనుమానిత వ్యాధులుంటే చికిత్సలకు సూచించాలి గాని అందుకు భిన్నమైన వెసులుబాటును వైద్యులు కల్పించాలని ప్రయత్నించడమేమిటని వాదించారు. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయ వాది సిద్దార్ధలూథ్రా, మాజీ ఎజీ దమ్మాల పాటి శ్రీనివాస్‌లు సిఐడి న్యాయవాదికి కౌంటర్ వాదనలు చేసారు. మధ్యంతర. పూర్తి స్థాయి బెయిల్‌కు సంబంధించి పలు అంశాలు న్యాయస్దానం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎన్నికలకు ముందు ఉద్దేశపూర్వకంగా చంద్రబాబును అరెస్ట్ చేసారన్నారు. బెయిల్‌పై విచారణ జరుగుతున్న సందర్భంలో కేసు మూలాల్లోకి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఈ కేసుకు సంబంధించి 2018 నుంచి విచారణ జరుగుతుందని సిఐడి తెలిపింద న్నారు. అదే నిజమైతే ఇప్పుడు ఇంత హడావిడిగా ఎందుకు విచారణ చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. కోర్టులో ఇరుపక్షాలు విన్న తరువాత న్యాయమూర్తి ఇక ఆర్గ్యుమెంట్స్ పూర్తయినట్లు స్పష్టం చేసారు. ఈ కేసులో తీర్పు రిజర్వు చేసామని న్యాయమూర్తి ప్రకటించారు. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు నిందితు నిగా ఉన్నారు. ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు విజయవాడ ఎసిబి కోర్టు నిరాకరించింది. అనంతర పరిస్థితుల్లో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. కంటి శస్త్రచికిత్సతో పాటు, ఇతర అనారోగ్య సమస్యల దృష్ట్యా ఆయనకు హైకోర్టు ఇటీవల మధ్యంతర బెయిల్ ఇచ్చింది.

ఈ బెయిల్ గడువు ఈ నెల 24తో ముగియనుంది. దీంతో ఆయన తరుపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది. ప్రస్తుతం చంద్రబాబు హైదారాబాద్‌లోని తన నివాసగృహంలో ఉన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 18

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 18 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,510కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68, 057 మంది కోలుకోగా 158 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,295కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,919కి చేరగా, 80,23,347మంది వరకు కోలుకున్నారు.

1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,521కి చేరింది. అందులో 68,35,409 మంది కోలుకున్నారు. 72,043మంది మరణించారు.

# దేవదేవుని అనుగ్రహం కోసం సంకల్పంతో యజ్ఞం

## విశేషమైన రోజుల్లో సామాన్య భక్తులకు అవకాశం

**తిరుమల,నవంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంత తిరుపతి అలిపిరి సప్తగోప్రదక్షిణ మందిరంలో నిర్వహించతలపెట్టిన "శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం"సామాన్యభక్తులకు కూడా అవకాశం కల్పించేవిధంగా ఉందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఏడుకొండలస్వామి పాదాలక్రింద తమ శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం కోసం సంకల్పం చెప్పుకుని యజ్ఞం నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు ఇఒ చెప్పారు. హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా అలిపిరిలోని సప్తగోప్రదక్షిణ మందిరంలో ఈనెల 23వతేదీ ఉదయం 9గంటలకు నిర్వహించ తలపెట్టిన శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం ,ఏర్పాట్లు, భక్తులకు సదుపాయాలు తదితర వాటిపై గురువారం ఉదయం టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీవేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ సిఏఫ్ శ్రీనివాస్, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ సామాన్యభక్తులు హోమం, యాగం నిర్వహించడం చాలా ఖర్చుతోకూడుకుందన్నారు. భక్తుల కోరిక మేరకు శ్రీవారి పాదాల వద్ద ఈ హోమం నిర్వహించడం శుభప్రదమన్నారు. ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఈ హోమం నిర్వహించనున్నామని త్వరలో శాశ్వత హోమ వేదికను ఏర్పాటుచేసి, ఈ హోమంలో పాల్గొనే గృహస్థులకు (ఇద్దరికి)వెయ్యిరూపాయలు టిక్కెట్ ధరగా నిర్ణయించామన్నారు. ప్రతిరోజూ 50 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో, 50 టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో ,వర్చువల్ టిక్కెట్లు ఎంతమందిఅయినా కొనుగోలుచేసి పాల్గొనవచ్చని ఇఒ వివరించారు. ఇక్కడ భక్తులకు సదుపాయాలు కల్పించామన్నారు.

# తీవ్ర వాయుగుండంగా అల్పపీడనం

## తెలంగాణకు వర్ష సూచన

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త :** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం గంట గంటకూ తీవ్రగా మారుతోంది. ఇది బలపడి వాయుగుండంగా మారింది. ప్రస్తుతం ఈ వాయుగుండం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారి వాయువ్య దిశగా కదులుతోందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. విశాఖపట్నం, ఒడిశా వద్ద పరదీప్‌కు ఆగ్నేయంగా 380 కిలోమీటర్లు, పశ్చిమబెంగాల్‌లని దిఘాకు దక్షిణంగా 530 కిలోమీటర్ల దూరంలో ఇది కేంద్రీకృతమై ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఈ తీవ్ర వాయుగుండం గంటకు 18 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతున్నటున ప్రకటించింది. ఈ వాయుగుండం ఈ నెల 18వ తేదీ నాటికి బంగ్లాదేశ్‌లోని ఖేపుపార–మోంగ్లా మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభాతంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, ఒడిశా తీరాల వెంబడి ఒక మోస్తరు నుండి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. అలాగే తెలంగాణలో అక్కడక్కడా చెదురుమదురు వర్షం పడే వీలుందని వాతావరణ శాఖ తెలియచేసింది.

# చంద్రబాబును కలిసిన ఎంపి రఘురామరాజు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 16:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎంపీ రఘురామకృష్ణంరాజు కలిశారు. గురువారంనాడు హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసినట్లు సమాచారం. చంద్రబాబు యోగక్షేమాలు అడిగినట్లు తెలుస్తోంది. చంద్రబాబుపై కేసులు అక్రమంగా బనాయించారని రాఘురామరాజు తప్పుపట్టారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులతో పాటు ఏపీలోని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవినీతి పాలనపై చర్చించినట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీవల ఆంధప్రదేశ్‌లోని రాష్ట్రంలో ఆర్థిక కుంభకోణాలపై కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఏపీ సిఎం జగన్ అక్రమాస్తులపై త్వరగా విచారన జరపాలని మాజీ ఎంపీ హరిరామ జోగయ్య పిటీషన్ వేయడం మంచి పరిణామమని, ఈ మేరకు తెలంగాణ హైకోర్టు జగన్‌కు నోటీసులు ఇవ్వడం శుభ పరిణామమని రఘురామరాజు పేర్కొన్నారు.



ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

# అభివృద్ధికి పట్టం కట్టాలి: ఎమ్మెల్సీ కవిత

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చేపట్టిన అభివృద్ధికి పట్టం కట్టాలని...నియోజకాభివృద్ధి కృషి చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్‌ను ఎమ్మెల్యేగా గెలిపిం చాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలంలో ప్రచార కార్యక్రమానికి గురువారం వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే డా.సంజయ్‌కు గదను బహూకరించారు. తదనం తరం జడ్పిచైర్‌పర్సన్ దావ వసంత, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన వారికి మండలంలోని మహిళలు బతుకమ్మలతో పాటు డప్పు చప్పులతో మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ నియో జకవర్గంలో కల్వకుంట్ల విదా ్యసాగర్‌రావు చేసిన అభివృద్ధి, బిఆర్ఎస్ ఫథకాలు చూసిన ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి నా అన్నలాంటి వారైన డా.సంజయ్‌ను గెలిపిస్తారాని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో వరుసగా మూడో సారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయి రికార్డు సృష్టిస్తారన్నారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళల్లా చూస్తూ పరిపాలన సాగిస్తూన్నారాన్నారు. బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి కెసిఆర్ భీమా పథకాన్ని అమలు చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతారాని గతంలో కరెంట్, ఎరువులు, విత్తనాల కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసే వారమని గుర్తుకు చేశారు. ప్రస్తుతం రైతులక ఆ పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే మహిళలకు సౌభాగ్యం పథకం నెలకు రూ.3వేలు, రూ.400లకే సిలిండర్ అందిస్తామన్నారు. మహిళలు బిడిలు చుట్టూతూ జీవనం కొనసాగిస్తూ వారిని దృష్టిలో పెట్టుకుని 2014 తరువాత వచ్చిన కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని సిఎం కోరినట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాక ముందు గ్రామాలు ఏ విధంగా ఉన్నాయో...ఈ పది ఏళ్ళల్లో ఎంత అభివృద్ధి చెందిందో గుర్తించాలని సూచించారు. ఎక్కడెక్కడ మంచి ఎమ్మెల్యేలు ఉన్నారో అక్కడ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి జరిగాయన్నారు.

ఆట



# ఉత్కంఠ పోరులో ఆస్ట్రేలియా విజయం

## 3 వికెట్ల తేడాతో ఫైనల్‌కు చేరిన ఆసిస్

## సెంచరీతో సఫారీలను ఆదుకున్న మిల్లర్

## తొలి నుండి పేలవంగా దక్షిణాఫ్రికా

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** ప్రపంచ కప్ రెండో సెమీ ఫైనల్‌లో విజయం సాధించిన ఆస్ట్రేలియా ఫైనల్‌కు అర్హత సాధించింది. దీంతో అన్ని జట్లు కంటే వరల్డ్ కప్ టోర్నీలో ఆస్ట్రేలియా అత్యధికంగా 8వ సారి ఫైనల్స్‌కు చేరినట్లయింది. ఇంకా 16 బంతులు మిగిలి ఉండగా 3 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. సఫారీ జట్టు నిర్ధేశించిన 212 పరుగుల లక్ష్యాన్ని ఆసిస్ 47.2 ఓవర్ల తేడాతో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో ఫైనల్ మ్యాచ్ భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనుంది. కోల్‌కత్తాలోని ఈడెన్స్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన రెండో సెమీ పోరులో ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా తలపడింది. టాస్ గెలిసి బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికాకు ఆదిలోనే షాక్‌ల మీద షాకులు తాకాయి. ఈ నేపథ్యంలో సఫారీలు 14 ఓవర్లు ముగిసే సరికి 4 వికెట్లు కోల్పోయి 44 పరుగులు మాత్రమే చేశారు. ఇదే విధంగా దక్షిణాఫ్రికా ఆటతీరులో అంతగా రాణించలేకపోయింది. అయితే మిడిలార్డర్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ సెంచరీతో ఆదుకోవడంతో ఆ జట్టు 212 పరుగులు స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా ముందుంచింది. అయితే ఆస్ట్రేలియా చాలా నెమ్మదిగా, ఎటువంటి కంగారూ లేకుండా నిదానంగా ఈ లక్ష్యాన్ని సాధించింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ 48 బంతుల్లో 62 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్స్‌లు కొట్టగా, డేవిడ్ వార్నర్ 18 బంతుల్లో 29 పరుగులు, 1 ఫోరు, 4 సిక్స్‌లు, స్టీవ్ స్మిత్ 62 బంతుల్లో 30 పరుగులు, 2 ఫోర్లు, మార్నస్ లాబుస్‌చగ్నే 31 బంతుల్లో 18 పరుగులు, 2 ఫక్షర్లు, జోష్ ఇంగ్లీస్ 49 బంతుల్లో 28 పరుగులు, 3 ఫోర్లు, మిచెల్ స్టార్క్ 38 బంతుల్లో 16 పరుగులు, 2 ఫోర్లు, పాట్ కమ్మిన్‌స 29 బంతుల్లో 14 పరుగులు, 2 ఫోర్లుతో ఆస్ట్రేలియా జట్టుకు విజయాన్ని చేకూర్చారు. కాగా తొలి నుండి దక్షిణాఫ్రికా జట్టు పేలవంగానే ఆడటంతో ఆది నుంచే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయారు. మిడిలార్డర్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ 101 బంతుల్లో 116 పరుగులకు 8 ఫోర్లు, 5 సిక్సర్లు చేసి ఆదుకోవడతో స్కోరు ఒకింత పెరిగింది. చివరకు ఆ జట్టు 49.4 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌట్ అయింది. హెన్రిచ్ క్లాసెస్ 48 బంతుల్లో 47 పరుగులు, 4 ఫక్షర్లు, 2 సిక్సర్లు చేసి రాణించాడు. ఆస్ట్రేలియా పేస్ ద్వయం మిచెల్ స్టార్క్, జోష్ హెజిల్‌వుడ్‌లు ఆరంభం నుంచే దక్షిణాఫ్రికా జట్లు పతనాన్ని శాంసించారు. ఈ టోర్నీలో అత్యంత పేలవమైన ఆట తీరుతో విసిగించిన కెప్టెన్ తెంబా బవుమా ఒక్క పరుగు కూడా చేయకుండా 4 బంతులతో తొలి ఓవర్‌లోనే ఔట్ అయ్యాడు. అలాగే 14 బంతులాడి 3 పరుగులే చేసిన క్వింటన్ డికాక్ హెజిల్‌వుడ్ వేసిన వేసిన 6వ ఓవర్లో కమిన్స్ చేతికి చిక్కాడు. 31 బాల్స్ ఆడి 6 పరుగులే చేసిన డసెన్‌నూ హెజిల్‌వుడ్ ఔట్ చేయగా, 10 పరుగులు చేసిన మార్కరమ్‌ను స్టార్క్ పెవిలియన్ చేర్చాడు. కాగా 24 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన సఫారీ టీమ్‌ను క్లాసెస్-మిల్లర్‌లు ఆదుకున్నారు. ఈ ఇద్దరూ 5వ వికెట్‌కు 95 పరుగులు జోడించారు. 19 ఓవర్ల పాటు, వికెట్ల పతాన్ని ఆపిన ఈ జోడీ కుదురుకుంటున్న క్రమంలో ఆస్ట్రేలియా పార్ట్‌టైమ్ స్పిన్నర్ ట్రావిస్ హెడ్ దక్షిణాఫ్రికాను మరోసారి దెబ్బతీశాడు. ఒకే ఓవర్లో క్లాసెస్ పాటు, మార్కో జాన్సెన్‌ను ఔట్ చేశాడు. ఈ విధంగా క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతున్నా మిల్లర్ పట్టుదలగా ఆడాడు. క్లాసెన్, జాన్సెన్ నిష్క్రమించిన తర్వాత క్రీజులోకి వచ్చిన డెరాల్డ్ కోయెట్జ్ 39 బంతుల్లో 19 పరుగులు, 2 ఫోర్లుతో కలిసి 7 వికెట్‌కు 76 బంతుల్లో 53 పరుగులు జోడించాడు. కొయెట్జ్‌తో వికెట్ల మధ్య పరిగెత్తుతూనే వీలు చిక్కినప్పుడల్లా బంతిని బౌండరీ లైన్ దాటించాడు. 115 బంతుల్లో మిల్లర్ సెంచరీని పూర్తి చేశాడు. కానీ సెంచరీ తర్వాత మరుసటి బంతికే కమిన్స్ బౌలింగ్‌లో హెడ్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆసిస్ బౌలర్లలో స్టార్క్‌కు 3 వికెట్లు దక్కగా హెజిల్‌వుడ్, కమిన్స్, హెడ్‌లు తలా 2 వికెట్లు తీశారు. హెజిల్‌వుడ్ 8 ఓవరున వేసి ఏకంగా 3 మెయిడిన్లు చేయడమే కాకుండా 12 పరుగులే ఇచ్చి 2 వికెట్లు తీశాడు.



## వరల్డ్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్

# రేస్‌లో భారత్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** ఈ ఏడాది ప్రపంచ పురుషుల అత్యుత్తమ అథ్లెట్ పురస్కారం జాబితాలో భారత్‌కు చోటు దక్కింది. ఈ పురస్కార తుది జాబితాలో భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు స్థానం లభించింది. నెల రోజుల క్రితం ప్రపంచ అథ్లెటిక్స్ ఈ అవార్డుల కోసం 11 మందిని నామినేట్ చేసిది. అక్టోబరు 28వ తేదీతో దీనిపై ఓటింగ్ ముగిసింది. సామాజిక మాధ్యమాల్లో నిర్వహించిన ఓటింగ్‌లో మొత్తం 20 లక్షల మంది పాల్గొన్నారు. ఈ ఓటింగ్ అనంతరం నామినేట్ చేసిన 11 మంది నుండి టాప్ 5 ఆటగాళ్లను ఎంపిక చేశారు. ఈ 5గురిలో ఒకరికి డిసెంబరు 11వ తేదీన వరల్డ్ అథ్లెట్ ఆఫ్ ద ఇయర్ అవార్డు లభిస్తుంది. ఈ ఏడాది నీరజ్ అద్భుత ప్రదర్శన చేశాడు. ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో తొలి సారి స్వర్ణ పతకం సాధించడంతో పాటు, ఆసియా క్రీడల్లో తన పసిడి పతకాన్ని నిలబెట్టుకున్నాడు. నీరజ్‌తో పాటు, అమెరికాకు చెందిన రియాన్ క్రుసెర్ (షాట్‌పుట్), స్వీడన్‌కు చెందిన డుప్లాంటిస్ (పోల్‌వాల్ట్), కెన్యా ఆటగాడు కిప్టుమ్ (మారథాన్), అమెరికాకు చెందిన నోవా లైల్స్ (100, 200 మీటర్లు) వరల్డ్ అథ్లెట్ ఆఫ్ ద ఇయర్ పురస్కారం రేసులో న్నారు.

# వరల్డ్ కప్ చరిత్రలో సౌతాఫ్రికా చెత్త స్కోర్

## అత్యల్ప స్కోర్లు చేసిన జట్లలో పాక్, శ్రీలంక, కెనడా, విండీస్

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ రెండో సెమీస్ పోరులో భాగంగా కోల్‌కత్తాలోని ఈడెన్స్ గార్డెన్స్ వేదికగా ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా తలపడింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా తొలుత బ్యాటింగ్ మొదలుపెట్టింది. కానీ ఆ జట్టుకు ఆరంభం మాత్రం చాలా పేలవంగా తయారైంది. 14 ఓవర్లు ముగిసే సరికి 4వికెట్లు కోల్పోయి 44పరుగులు మాత్రమే చేసింది. అయితే ఓ దశలో పవర్ ప్లేలో దక్షిణాఫ్రికా జట్టు కేవలం 18 పరుగులు మాత్రమే చేసింది. ఈ దశలో 2 వికెట్లు కోల్పోయింది. దక్షిణాఫ్రికా చేసిన ఈ అత్యల్ప స్కోర్ రెండోదిగా నిలిచింది. అంతకు ముందు శ్రీలంక టీం పవర్ ప్లేలో 6 వికెట్లు కోల్పోయి 14 పరుగులు మాత్రమే చేసింది. అది కూడా భారత్‌మ్యాచ్‌లో కావడ గమనార్హం. 2015లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు 2 వికెట్లు కోల్పోయి 14 పరుగులు చేసింది. అలాగే 2011లో కెనడా, జింబాబ్వే మధ్య జరిగిన పోరులో కెనడా 3 వికెట్ల కోల్పాయి 14 పరుగులు చేసింది. ఇక అదే సమయంలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యార్‌లో విండీస్ 3 వికెట్లు కోల్పోయి 18 పరుగులు స్కోరు చేసింది. ఈ విధంగా వన్ ప్రపంచ కప్‌లో పవర్‌ప్లేలో అత్యల్ప ఓపెనింగ్ స్కోరు చేసిన జట్ల వివరాలను పరిశీలిస్తే 2015లో జింబాబ్వేపై జరిగిన పోటీలో పాకిస్థాన్ 2 వికెట్లు కోల్పోయి 14 పరుగులు చేయగా, 2023లో భారత్‌తో తలపడిన శ్రీలంక 6 వికెట్లు నష్టానికి 14 పరుగులు, 2011లో జింబాబ్వేపై కెనడా 3 వికెట్లు నష్టానికి 14 పరుగులు, 2011లో పాకిస్థాన్‌పై వెస్టిండీస్ 3 వికెట్ల నష్టానికి 18 పరుగులు, 2023లో ఆస్ట్రేలియాపై దక్షిణాఫ్రికా 2 వికెట్లు నష్టానికి 18 పరుగులు, 20111లో శ్రీలంకపై కెనడా 3 వికెట్లను కోల్పోయి 20 పరుగులు చేసింది.

# టి20 పాక్ కొత్త కెప్టెన్‌గా షాహీన్ అఫ్రిది

## టెస్ట్ కెప్టెన్‌గా షాన్ మసూద్..

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** వరల్డ్ కప్‌లో పాకిస్థాన్ క్రికెట్ జట్టు పేలవమైన ప్రదర్శనతో కనీసం సెమీస్‌కు కూడా చేరకుండానే ఇంటికి వెళ్లిపోయింది. దీంతో పాక్ క్రికెట్ జట్టు కెప్టెన్‌కు బాబర్ అజామ్ గుడ్ బై చెప్పడంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆ వెనువెంటనే వివిధ సీరీస్‌కు కెప్టెన్‌లను నియమించింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు టెస్ట్, టి 20 ఫార్మాట్‌లలో తమ కొత్త కెప్టెన్లను గురువారం ప్రకటించింది. అయితే వన్డేలకు మాత్రం పాక్ క్రికెట్ బోర్డు కొత్త రధసారధిని మాత్రం ప్రకటించ లేదు. పాకిస్థాన్ టి 20 కెప్టెన్‌గా స్టార్ పెసర్ షాహీన్ షా అఫ్రిదిని ఎంపిక చేసింది. అదేవిధంగా టెస్టు కెప్టెన్‌గా వెటరన్ ఆటగాడు షాన్ మసూద్‌ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నియమించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేసింది. ఇక స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్‌కు వన్డేల్లో సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా వన్డే ప్రపంచ కప్ పోటీల్లో దారుణ పరాభవానికి గురికావడంతో ఇప్పటి వరకూ ఉన్న కెప్టెన్ బాబర్ అజామ్ తన కెప్టెన్సీ పదవి నుండి వైదొలగుతున్నట్లు ప్రకటించాడు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన నిర్ణయాన్ని పేర్కొన్నాడు. అన్ని ఫార్మాట్ల నుండి కెప్టెన్‌గా వైదొలుగుతున్నట్లు వెల్లడించాడు. అయితే ఇక నుండి మూడు ఫార్మాట్లలో ప్లేయర్‌గా మాత్రమే కొనసాగనున్నట్లు తెలిపాడు. జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాలని 2019 సంవత్సరంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) నుండి పిలుపు వచ్చిందన్నాడు. అది తనకు ఇంకా గుర్తుందని చెప్పాడు. గడచిన 4 ఏళ్లుగా ఫీల్డ్ లోపల, బయటా అనేక ఎత్తు పల్లాలు చూశానని వివరించాడు. ప్రపంచ క్రికెట్‌లో పాకిస్థాన్ గౌరవాన్ని నిలబెట్టాలని నిజాయితీగా ప్రయత్నించానని వెల్లడించాడు. ఇది కఠినమైన నిర్ణయమే అయినా, ఇక నుండి అన్ని ఫార్మాట్లలో కెప్టెన్సీ బాధ్యతల నుండి తప్పుకుంటున్నానని స్పష్టం చేశాడు. ఇందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నానని, తదుపరి పాకిస్థాన్ క్రికెట్ జట్టు కెప్టెన్‌కు, ఇతర సభ్యులకు అన్ని విధాలుగాను సహకరిస్తానని అజామ్ ట్విట్టర్‌లో పేర్కొన్నాడు.

# 'సహారాపై కేసు కొనసాగిస్తున్నాం: సెబి



**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశంలో సహారా గ్రూప్ అంటే దాదాపు అంద రికీ తెలిసే ఉంటుంది. దశాబ్దం కిందట అనేక మంది సామాన్య కుటుం బాలు సైతం చిన్న మొత్తంలో తమ డబ్బును దాచుకున్న వేల కోట్ల విలువైన కంపెనీ ఇది. ఫైనాన్స్ నుంచి రియల్టీ వరకు అనేక వ్యాపారాలను ఇది నిర్వహించింది. తాజాగా కంపెనీ వ్యవస్థాపకుడు సుబ్రతా రాయ్ చాలా కాలం ఆరోగ్య సమస్య లతో బాధపడి ఇటీవల మరణించిన విషయం విదితమే. అయితే సుబ్రతా రాయ్ మరణ తర్వాత కేపిటల్ మార్కెట్ల రెగ్యులేటరీ సంస్థ సెబి సహారా గ్రూప్‌పై కేసును కొనసాగి స్తోంది. ఈ కేసు ఒక ఎంటిటి ప్రవర్తనకు సంబంధించినదంటూ ఫిక్కీ ఈవెంట్‌లో విలేకరు లతో మాట్లాడుతూ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఛైర్‌పర్సన్ మాధబి పూరీ బుచ్ స్పష్టం చేశారు. ఎవరైనా జీవించి ఉన్నా లేక మరణించినా కేసు కొనసాగు తుందని ఆమె స్పష్టం చేశారు. సెప్టెంబర్ 30, 2009న సహారాగ్రూప్ కంపెనీ ప్రైమ్ సిటీ ఐపిఒ కోసం సెబి వద్ద ముసాయిదాను దాఖలు చేసింది. అయితే ఇందులో రియల్‌ఎస్టేట్, హౌసింగ్ కంపెనీల నిధుల సేకరణ ప్రక్రియలో సెబి లోపాలను గుర్తించింది. ఇదే క్రమంలో డిసెంబరు 25, 2009, జనవరి 2010న రెండు కంపెనీలు పూర్తిగా కన్వర్టబుల్ డిబెంచర్ల ద్వారా డబ్బును సేకరిస్తున్నట్లు సెబి ఫిర్యాదులను అందుకుంది. దీని ద్వారా కంపెనీ దేశవ్యాప్తంగా 2.5 కోట్ల మంది నుంచి సుమారు రూ.24వేల కోట్లను సేకరించినట్లు సెబీకి తెలిసింది. అసలు బాండ్లను జారీచేసేందుకు సహారా సంస్థ సెబి నుంచి తగిన అనుమతులు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించింది. విష యం సుప్రీంకోర్టుకు చేరుకోవడంతో 2012లో ఇన్వెస్టర్ల వివ రాలను సెబీకి ఇవ్వాలని అలాగే ప్రజల నుంచి సేకరించిన మొత్తాన్ని 15శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలని కోర్టు సహారా యాజమాన్యాన్ని ఆదేశించింది. దీంతో 2013లో సహారా మొత్తం 127 ట్రక్కుల్లో ఒఎఫ్‌సిడి పత్రాలను సెబీకి పంపింది. దీంతో అప్పట్లో ముంబైలో శివార్లలో ట్రాఫిక్ జామ్ అయింది. ఆ తర్వాత ఫిబ్రవరి 28, 2014లో ఇన్వెస్టర్లకు రూ.24,400 కోట్లను తిరిగిచెల్లించాలని సుప్రీంకోర్టు సుబ్రతారాయ్‌కి సూచిం చింది. అప్పటి నుంచి కేసు కొనసా గుతూనే ఉంది.


# బ్యాంకు అకౌంట్లలోకి పొరపాటున రూ.820 కోట్లు..

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ప్రభుత్వ రంగానికి చెందిన యూకో బ్యాంకు ఖాతాదారుల అకౌంట్లలోకి రూ.820 కోట్లు పొరపాటున జమ అయ్యాయి. ఇమిడియేట్ పేమెంట్ సర్వీస్‌లో సాంకేతిక లోపం కారణంగా ఈ పరిణామం చోటు చేసుకుంది. సత్వరమే బ్యాంకు చర్యలు చేపట్టి, జమ అయిన ఖాతాలను బ్లాక్‌లో పెట్టింది. ఆయా ఖాతాల నుంచి రూ.649 కోట్లు రికవరీ చేసింది. ఇప్పటి వరకు 79శాతం సొమ్ము వెనక్కి రప్పించినట్లు యూకో బ్యాంకు గురు వారం తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఇంకా 171 కోట్లు మొత్తం వెనక్కి రావాల్సి ఉందని తెలిపింది. అయితే ఈ పొరపాటు మానవ తప్పిదమా? హ్యాకింగ్ ఏమైనా జరిగిందా? అనే దానిపై బ్యాంకు స్పష్టతను ఇవ్వలేదు. యూకో బ్యాంకులో జరిగిన ఈ పొరపాటు నవంబరు 15న బుధవారం వెలుగులోకి వచ్చింది. వేకే బ్యాంకులకు చెందిన వినియోగదారులు చేసిన పేమెంట్ తమ బ్యాంకుల కు చెందిన ఖాతాదారుల ఖాతాల్లో జమఅయినట్లు యూకో బ్యాంకు ఓ ప్రకటనలో తెలిపింది. నవంబరు 10-13 తేదీల మధ్య ఐఎంపిఎస్‌లో సాంకేతిక లోపంవల్ల ఈ పొరపాటు జరిగినట్లు బ్యాంకు వెల్లడించింది. అయితే తమ బ్యాంకుల ఖాతాల్లోకి జమ అయినప్పటికీ, వాస్తవంగా ఆయా ఖాతాల నుంచి సొమ్ము తమ బ్యాంకుకు రాలేదని పేర్కొంది. దీంతో సత్వరమే ఐఎంపిఎస్ ఛానెల్‌ను ఆఫ్‌లైన్ చేశామని యూకో బ్యాంకు తెలిపింది. ఈ వ్యవహా రంలో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల సహాయం కూడా తీసుకుంటున్నామని పేర్కొంది. ఈ నేపథ్యంలో గురువారం యూకో బ్యాంకు షేర్లు ఎన్ఎస్ఇలో ఒకశాతం నష్టంతో రూ.39.35 వద్ద ట్రేడవుతు న్నాయి.

# తగ్గిన కమర్షియల్ సిలిండర్ ధర

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ఢిల్లీతో సహ నాలుగు మెట్రో నగరాల్లో వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధరల్లో ప్రభుత్వ చమురు కంపెనీలు పెద్ద కోత విధిం చాయి. దీంతో నవంబరు 16 నుంచి దేశవ్యాప్తంగా తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలు అమల్లోకి వచ్చాయి. దేశంలోని చమురు కంపెనీలు కమర్షియల్ 19 కేజీల సిలిండర్ ధరను రూ.57.50 మేర తగ్గించాయి. ఢిల్లీలో రూ.1775.50, కోల్‌కతాలో రూ.1885.50, ముంబైలో రూ.1728, చెన్నై లో రూ.1942గా కొనసాగుతున్నాయి. తాజా గ్యాస్ ధరల తగ్గింపు కొన్ని కంపెనీల షేర్లను పెంచాయి. వీటిని పరిశీలిస్తే, జూబిలెంట్ ఫుడ్‌వర్క్స్, రెస్టారెంట్ బ్రాండ్స్, దేవయాని ఇంటర్నేషనల్, సఫైర్ ఫుడ్స్, స్పెషాలి టీ రెస్టారెంట్స్, కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ షేర్లు 3-20 శాతం వరకు లాభపడ్డాయి. ఇదే క్రమంలో చాలెట్ హోటల్స్, హెచ్ఎల్‌వి, టిజిబి బాంక్వెట్స్, ఓరియంటల్ హోటల్స్ వంటి హోటల్ స్టాక్‌లు 1-2 శాతం పెరగ్గా, ఇఐసి, మహీంద్రా హాలిడేస్, లెమన్ ట్రీ, ఇండి యన్ హోటల్స్ 0.9శాతం వరకు క్షీణించాయి. తాజా నిర్ణయం తర్వాత చమురుకంపెనీల షేర్లు హెచ్‌పిసిఎల్2.1శాతం పెరిగి రూ.400.5కి చేరగా, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ స్టాక్ ధర 4.1శాతం పెరిగి 52 రూపాయలకి చేరుకుంది.


ఆదాయపు పన్ను శాఖ
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్
పన్ను చెల్లింపుదారులకు గమనిక
ఇ-వెరిఫికేషన్ పథకం, 2021
AISలో ఆర్థిక లావాదేవీల ప్రదర్శనకు సంబంధించి ఏదైనా అభ్యంతరమా?
అయితే మేము మూలాల నుండి వెరిఫై చేస్తాం




- మీ ఆదాయపు పన్ను అకౌంట్ యొక్క AIS ట్యాబ్‌లో అందుబాటులో ఉన్న ఆర్థిక లావాదేవీలను www.incometax.gov.in వద్ద చెకింగ్
- మీకు అంగీకారం లేకపోతే, అభ్యంతరం వ్యక్తం చేయండి. మేము మూలాలతో చెక్ చేస్తాం

1 ITRతో, సమాచారం యొక్క మిస్ మేచ్ కొనసాగితే ఇ-వెరిఫికేషన్ పథకం క్రింద నోటీస్ జారీ చేయవచ్చు.

2 ఇ-వెరిఫికేషన్ పథకం, 2021 క్రింద అన్ని అవసరమైన చర్యలు ఎలక్ట్రానిక్ విధానంలో నిర్వహించబడతాయి.

3 అటువంటి కేసులలో, ఆదాయపు రిటర్న్, అర్హతను బట్టి 139(8A) యొక్క IT చట్టం, 1961 క్రింద అప్‌డేటెడ్ చేసుకొనవచ్చును

4 ఇ-వెరిఫికేషన్ క్రింద జారీ అయిన నోటీస్ పట్ల మీ స్పందన ఆ విషయాన్ని ముగించడానికి సహాయ పడవచ్చు.

ఇది స్వచ్ఛంద పన్ను అనుకూల వర్తింపునకు ముందడుగు

cbc 15401/13/0016/2324

ఇ-బ్రోచర్‌ల కొరకు QR కోడ్ స్కాన్ చేయండి

హెల్ప్‌లైన్ 18001034215

ఇ-వెరిఫికేషన్ పథకం, 2021పై FAQలు
(QR కోడ్ మరియు www.incometax.gov.in పై అందుబాటులో ఉన్నాయి)

సమాచారం కొరకు QR కోడ్ స్కాన్ చేయండి

@IncomeTaxIndia @IncomeTaxIndia.Official @IncomeTaxIndiaOfficial @Income Tax India Incometaxindia.gov.in


Printed and Published by Girish Sangi, CMD And Manging Editor On Behalf Of Aga AGA Publications LTD, MGM Hospital road Warangal , TELANGANA-506002 RIN No ; 64849/96 Editor * Damerla Saibaba, * Responsible for Selection Of News Under the PRB Act. Regd : No.H/SD/337/12-14 postal line liance-L/R NP WGL-8/12-14